స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

మరో నాలుగు
చెరువుల పునరుద్ధరణ
• రూ.107 కోట్లతో చేపట్టిన హైడ్రా
2

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 38 | శనివారం, 27 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 38 | SATURDAY, JUNE 27, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే



• ఈ మహమ్మారిని తరిమి కొట్టడంలో కలసి రండి • ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను మిగతా 2లో..

## డ్రగ్స్ రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

• డ్రగ్స్‌పై పోరాటంలో ఈగిల్ ఫోర్స్ కృషి అసామాన్యం • డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్త పడాలి • ఈగిల్ ఫోర్స్ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

విలువైన జీవితాన్ని డ్రగ్స్ బారిన పడి నాశనం చేసుకోవద్దని విద్యార్థులు, యువతకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ మహమ్మారి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, అందరం కలిసికట్టుగా పోరాడినప్పుడే డ్రగ్స్ లేని సమాజాన్ని సాధించగలమని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రత్యేకంగా పనిచేస్తున్న ఈగల్ ఫోర్స్‌కు ఆర్థికంగా ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం అన్ని విధాలా పూర్తి సహకారాన్ని అందిస్తుందని భరోసా ఇచ్చారు. తమ పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరుకునే తల్లిదండ్రుల ఆశ, రాష్ట్ర ప్రభుత్వ కల ఒక్కటేనని.. అది యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండటమేనని ఉద్ఘాటించారు. శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ మిగతా 2లో..



# తెలంగాణ కొత్త సీఎస్ సంజయ్ జాజు

• ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం • 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి • జూన్ 30తో ముగియనున్న రామకృష్ణారావు పదవీ కాలం

హైదరాబాద్, జూన్ 26 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో అత్యున్నత స్థాయిలో ఒక కీలక మార్పు చోటుచేసుకుంది. రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితుల య్యారు. ప్రస్తుతం సీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె.రామకృష్ణారావు సుదీర్ఘ పదవీకాలం పొడిగించిన గడువుతో సహా జూన్ 30తో ముగియనుంది. అదే రోజున సంజయ్ జాజు రాష్ట్ర అత్యున్నత బ్యూరోక్రాటిక్ పదవిని స్వీకరించను న్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వు లు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అభ్యర్థన మేర కు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆయన్ను కేంద్ర సర్వీసుల నుండి రిలీవ్ చేసి మాతృ కేడర్‌కు పంపిన మరు సటి రోజే ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.సంజయ్ జాజుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్రంలోనూ అత్యంత సమర్థుడైన అధికారిగా పేరుంది. 1992 బ్యాచ్ తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన.. ఉమ్మడి ఏపీలో ఐటీ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పనిచేసినప్పుడు నేటికీ ప్రజలకు అందుబాటులో ఉన్న విప్లవాత్మక డిజిటల్ సేవలైన మీసేవ, మున్సిపల్ పరిధిలో సౌకర్యం ప్రాజెక్టులను మిగతా 2లో..

## రాష్ట్రంలో 13మంది ఐఏఎస్‌ల బదిలీ

• సిఎంఓ నుంచి అజిత్ రెడ్డి ఔట్
• కొత్తగా ఇన్వెస్ట్ తెలంగాణ సివివోగా నియామకం
• సిఎంవో ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్
• జిఎడి ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్
• అటవీ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్



2 లో..

## 235కు చేరిన మృతుల సంఖ్య

• క్రమంగా పెరుగుతోన్న వెనెజువెల భూకంప మృతుల సంఖ్య • ఇంకా దొరకని 40వేల మంది ఆచూకీ • భవన శిథిలాల కింద అనేక మంది!? • వెనెజువెల వ్యాప్తంగా తీవ్ర విధ్వంసం • సహాయం కోసం ముందుకొచ్చిన దేశాలు • అపరేషన్ అమిస్టాడ్ • వెనెజువెలాకు భారత్ ఆపన్నహస్తం • రెండు విమానాల్లో సామగ్రి



కారకాస్, జూన్ 26: దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాను భారీ భూకంపాలు వణికించాయి. సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు శక్తిమంతమైన భూప్రకంపనలతో దేశవ్యాప్తంగా తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఈ ప్రకృతి విపత్తులో మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 235 మంది మృతి చెందినట్లు వెనెజువెలా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4,300 మంది గాయపడినట్లు తెలిపింది. అనేక మంది భవన శిథిలాల కింద చిక్కుకుపోవడంతో సహాయక బృందాలు వారిని వెలికితీసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాయి. అధికారుల మిగతా 2లో..



2 లో..

## మూడ్రోజులు భారీ వర్షాలు

• వాతావరణశాఖ భారీ రెయిన్ అలర్ట్ జారీ
• అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

## హైదరాబాద్‌లో తొలి డేటా సెంటర్ సిటీ

• దేశంలోనే సరికొత్త అధ్యాయానికి నాంది • 1,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ నగరం • వికారాబాద్ జిల్లా చేవెళ్ల త్వరలో ఏర్పాటు • సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

సాంకేతిక రంగంలో ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హైదరాబాద్ మహానగరం, ఇప్పుడు మరో సంచలన ప్రాజెక్టుకు వేదిక కాబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేందుకు భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా, కేవలం డేటా సెంటర్ల కోసమే ఒక పూర్తి 'డేటా సెంటర్ నగరాన్ని' అభివృద్ధి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో ఈ ప్రాజెక్ట్ దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. హైదరాబాద్‌కు సుమారు మిగతా 2లో..



## ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

• ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం
• ప్రజల జీవన ప్రమాణాల పెంపు
• డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత
• ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
• నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ
• డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ



న్యూఢిల్లీ, జూన్ 26: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్య రాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందుబాటులోకి వచ్చాయనే అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను ఏ విధంగా మారుస్తున్నాయో ఇద్దరు నేతలూ సుదీర్ఘంగా సమీక్షించారు. ధాని మోదీ తన (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సమావేశం గురించి వివరిస్తూ, ఆర్థిక సమ్మిళితంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన గొంతుకగా ఉన్న క్వీన్ మాక్సిమాను మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం 27 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 38
Follow:

# మరో నాలుగు చెరువుల పునరుద్ధరణ

● రూ.107 కోట్లతో చేపట్టిన హైడ్రా

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

నగరంలో వరదల కట్టడి, భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీచెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రూ. 107 కోట్ల భారీ వ్యయంతో మరో నాలుగు ప్రముఖ చెరువుల అభి వృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ అధికారికంగా ప్రారంభించారు. ఇబ్రహీంపట్నంలోని పెద్ద చెరువు, కాముని చెరువుల వద్ద ఆయన స్వయంగా భూమి పూజ చేసి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా చేపట్టిన ఈ పునరుద్ధరణ జాబితాలో ఇబ్రహీం పెద్ద చెరువు, భగీరథమ్మ చెరువు, కాముని చెరువు, కాప్రా చెరువులు ఉన్నాయి. మొత్తం 311 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఉన్న ఈ నాలుగు చెరువులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. వీటిని కేవలం జలాశయాలుగానే కాకుండా, స్థానికులకు ఆహ్లాదాన్ని పంచే అద్భుతమైన పర్యాటక కేంద్రాలుగా మార్చనున్నారు. ఇందులో భాగంగా చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు పెద్ద చెరువుల్లో పర్యాటక శాఖ సహకారంతో త్వరలోనే బోటింగ్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# హైదరాబాద్‌లో తొలి 'డేటా సెంటర్ సిటీ'

(మొదటి పేజీ తరువాయి)

55 కిలోమీటర్ల దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో దాదాపు 1,500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఈ అత్యాధునిక డేటా సెంటర్ నగరాన్ని నిర్మించనున్నారు. డేటా సెంటర్లు అంటే కేవలం కంప్యూటర్లు ఉండే భవనాలు మాత్రమే కాదు. వాటిలో వేలాది హై-ఎండ్ సర్వర్లు ఉంటాయి. వాటిని నిరంతరం రన్ చేయడానికి, సురక్షితంగా ఉంచడానికి విస్తృతమైన శీతలీకరణ వ్యవస్థలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, భారీ ట్రాన్స్‌ఫార్మర్లు, నెట్‌వర్క్ పరికరాలు, భవిష్యత్ విస్తరణకు భారీ స్థలం అవసరం. అందుకే ఈ ప్రాజెక్ట్ కోసం 1,500 ఎకరాల భూమిని కేటాయించారు. డేటా సెంటర్ సిటీలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలకు ప్రత్యేక మౌలిక వసతులు కల్పించనున్నారు. హైసెక్యూరిటీ జోన్లు, అత్యాధునిక ఫైబర్ కనెక్టివిటీ, విశ్వసనీయ విద్యుత్ సరఫరా, డిజిటల్ నెట్‌వర్క్ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రాజెక్టు రూపకల్పన జరుగుతోంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నీరు, విద్యుత్, రవాణా, డిజిటల్ కనెక్టివిటీపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు సమాచారం. భూమి గుర్తింపు ప్రక్రియ కూడా పూర్తయినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఈ ప్రాజెక్టుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.ఇది ఒక సాధారణ ఐటీ పార్క్ లేదా పారిశ్రామిక ప్రాంతం లాంటిది కాదు. డేటా సెంటర్ కంపెనీల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ప్లగ్-అండ్-ప్లే పద్ధతిలో మౌలిక సదుపాయాలను ఇక్కడ ముందే సిద్ధం చేస్తోంది ప్రభుత్వం. ఒకే ప్రాంగణంలో పవర్ సబ్‌స్టేషన్లు, హై-స్పీడ్ ఫైబర్ నెట్‌వర్క్‌లు, కూలింగ్ సిస్టమ్‌లు, బ్యాకప్ పవర్, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల వివిధ కంపెనీలు తమ వ్యాపారాల కోసం వేర్వేరు ప్రాంతాల్లో విద్యుత్, నీరు లేదా ఇంటర్నెట్ కనెక్షన్ల కోసం తిరగాల్సిన అవసరం ఉండదు. అతి తక్కువ సమయంలోనే తమ సర్వర్లను ఇక్కడ ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు ప్రారంభించవచ్చు.ఈ ప్రాజెక్ట్ అత్యంత ప్రాధాన్యత కలిగిన, ప్రత్యేకమైన అంశం నీటి పునర్వినియోగం. డేటా సెంటర్లు రోజుకు 24 గంటలు పనిచేస్తాయి. కాబట్టి సర్వర్లు వేడెక్కకుండా చూడటానికి భారీగా నీరు అవసరమవుతుంది. తాగునీటిపై ఒత్తిడి పడకుండా ఉండేందుకు, ఇక్కడ మంచినీటికి బదులుగా శుద్ధి చేసిన మురుగునీటిని ఉపయోగించనున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్‌కి చెందిన 41 మురుగునీటి శుద్ధి కర్మాగారాల నుండి సుమారు 530 శుద్ధి చేసిన నీటిని రెండు వేర్వేరు పైప్‌లైన్‌ల ద్వారా ఈ డేటా సెంటర్ నగరానికి, పారిశ్రామిక ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు డేటా సెంటర్లను కేవలం వెబ్‌సైట్‌లు, సాధారణ క్లౌడ్ స్టోరేజ్ కోసం వాడేవారు. కానీ నేడు జెనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్ వాడకం విపరీతంగా పెరిగింది. గతంలో ఒకే సర్వర్ ర్యాక్ 5 నుండి 15 కిలోవాట్ల విద్యుత్‌ను వినియోగించుకోగా, ప్రస్తుత జీపీయూ-ఆధారిత ఏఐ సిస్టమ్‌లకు 30 నుండి 120 కిలోవాట్ల విద్యుత్ అవసరం అవుతోంది. ఈ భారీ విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడానికి ఈ ప్రాజెక్ట్‌లో కంపెనీలకు నిరంతరాయంగా 'ఓపెన్ యాక్సెస్ పవర' అందించనున్నారు. హైదరాబాద్ ఇప్పటికే అమెజాన్, మైక్రోసాఫ్ట్, కంట్రోల్‌ఎస్, క్యాపిటాల్యాండ్, ఎస్‌టిటి గ్లోబల్, ఎన్‌టిటి డేటా వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్లకు నిలయంగా మారింది.

# కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు

(మొదటి పేజీ తరువాయి)

డిజైన్ చేసి అమలు చేసిన ఘనత సాధించారు. అంతేకాకుండా, గతంలో ఉమ్మడి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా, విభజన తర్వాత ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రతినిధిగా పలు హోదాల్లో సేవలందించి క్షేత్రస్థాయి పరిపాలనపై తిరుగులేని పట్టు సాధించారు.సంజయ్ జాజు గత 13 ఏళ్లుగా కేంద్ర సర్వీసుల్లో డెప్యుటేషన్‌పై అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర రక్షణ ఉత్పాదక శాఖ , కేంద్ర సమాచార-ప్రసారాల శాఖ సెక్రటరీగా దేశ డిజిటల్, రక్షణ రంగాల విధాన నిర్ణయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణకు తిరిగి వచ్చే ముందు ఆయన కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్రంలో సుదీర్ఘ కాలం పనిచేయడం వల్ల ఢిల్లీ సర్కిళ్లలో గల ఉన్నతాధికారులు, వివిధ మంత్రిత్వ శాఖలతో ఆయనకు ఉన్న బలమైన నెట్‌వర్క్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడనుందని సచివాలయ వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ విరమణ తరుణంలో రేసులో జయేష్ రంజన్, వికాస్ రాజ్ వంటి పలువురు సీనియర్ల పేర్లు వినిపించినప్పటికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాత్రం సంజయ్ జాజు వైపే మొగ్గు చూపారు. దీనికి ప్రధాన కారణం ఆయనకున్న క్లీన్ ఇమేజ్ , వివాదరహిత ట్రాక్ రికార్డ్. రాష్ట్రంలో గుణాత్మక మార్పులు, పాలనా సంస్కరణలు తేవాలని భావిస్తున్న రేవంత్ రెడ్డికి.. ఐటీ, డిజిటల్ పరిపాలనలో ఎక్స్‌పర్ట్ అయిన జాజు అయితేనే కరెక్ట్ అని భావించారు. అంతేకాకుండా, కేంద్ర నిధుల సాధనలోను, కేంద్ర-రాష్ట్రాల మధ్య పెండింగ్ జలవివాదాలు, విభజన సమస్యల పరిష్కారంలో జాజుకు ఢిల్లీలో ఉన్న సీనియారిటీ మరియు పట్టు రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీరామరక్షగా మారుతుందని సీఎం గట్టిగా విశ్వసించారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మాతృ రాష్ట్రానికి తిరిగి వస్తున్న సంజయ్ జాజుకు సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించగానే పలు సవాళ్లు ఎదురుకానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్యారెంటీల అమలు, రాష్ట్ర ఆర్థిక వనరుల సమీకరణ, పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పరిపాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించాల్సి ఉంటుంది. ఒకవైపు ఐటీ విజనరీగా, మరోవైపు కఠినమైన టాస్క్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్న సంజయ్ జాజు.. రాబోయే రోజుల్లో తెలంగాణ బ్యూరోక్రసీని ఏ విధంగా లీడ్ చేస్తారనేది సచివాలయ ఉద్యోగ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

## రాష్ట్రంలో 13మంది ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్, జూన్ 26 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా బదిలీలలో భాగంగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌ను నియమించారు. అలాగే ఇప్పటివరకు సీఎంఓలో సేవలందించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొత్త బాధ్యతలను అప్పగించారు. జీఏడీ ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమితులు అయ్యారు. ఈ క్రమంలోనే పలువురు సీనియర్ అధికారులకు అదనపు బాధ్యతలను కూడా కేటాయించింది. విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులు కాగా.. ఆయనకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించగా.. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. చేనేత, హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సవ్యసాచి ఘోష్‌కు ఆ శాఖలోనే మరికొన్ని అదనపు బాధ్యతలను కేటాయించగా.. అదే శాఖకు జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవిని నియమించారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

అలాగే.. హెచ‌ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కె. చంద్రకళను, తెలంగాణ రెడ్‌కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ము షారఫ్ అలీని నియమించారు. ఆరఅండ్‌బీ స్పెషల్ సెక్రటరీగా గంగాధర్‌కు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా టి.వెంకన్నను నియమించారు. రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి అత్యంత కీలకమైన టూరిజం డైరెక్టర్‌గా కె.విద్యాసాగర్‌ను నియమించారు. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 30న పదవీ విరమణ చేయనున్న సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును ముఖ్యమంత్రికి అడ్వైజర్ / ఎక్స్‘ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నెం. 912 జారీ చేసింది. పరిపాలనలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవాన్ని వినియోగించుకునేందుకు రిటైర్మెంట్ రోజే ప్రభుత్వం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకానికి సంబంధించిన నిబంధనలు, షరతులను విడిగా జారీ చేస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

(మొదటి పేజీ తరువాయి)

కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశంలో ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ , ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన వంటి డిజిటల్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నడిచే డిజిటల్ విప్లవం.. ప్రజల జీవన ప్రమాణాల్ని ఏ విధంగా పెంచుతోందో వారు చర్చించారు. ఈ డిజిటల్ విధానాలు లక్షల మంది ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి, ఆర్థిక సాధికారత కల్పిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. భారతదేశం సాధించిన ఈ సాంకేతిక, ఆర్థిక సమ్మిళిత అనుభవాలను ప్రపంచంలోని ఇతర భాగస్వామ్య దేశాలతో పంచుకోవడానికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు భారతదేశ మోడల్ ఒక ఖర్చు-తక్కువ, సులభతరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని భారత ప్రభుత్వం పదేపదే తెలియజేస్తోంది. ఐక్యరాజ్యసమితి ఫైనాన్షియల్ హెల్త్ అడ్వకేట్‌గా తన మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా క్వీన్ మాక్సిమా.. ముంబై, న్యూఢిల్లీలను సందర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, భారతదేశం ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అద్భుతమైన ప్రగతిని సాధించిందని ప్రశంసించారు. ఒకప్పుడు కేవలం బ్యాంకింగ్ సేవలు అందించడం పైనే దృష్టి ఉండగా, ఇప్పుడు ఈ సాంకేతికతను ఉపయోగించి ప్రజల వాస్తవ ఆర్థిక ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలన్నది ప్రధాన అంశంగా మారిందని ఆమె అన్నారు. ముంబై పర్యటనలో క్వీన్ మాక్సిమా కొందరు సాధారణ ప్రజలు, నర్సులు, యువతతో ముఖాముఖి చర్చలు జరిపారు. వారు తమ ఆర్థిక నిర్వహణ, బడ్జెటింగ్, పొదుపు కోసం డిజిటల్ యాప్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను ఉచితంగా అందించే 'జన్ ధన' పథకం లబ్ధిదారులతో కూడా ఆమె ముచ్చటించి వారి సాధక బాధకాలను విన్నారు. డిజిటల్ చెల్లింపులు, సబ్సిడీల నేరు బదిలీ వంటి కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో అందరికీ సురక్షితమైన, అనుకూలమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడంలో క్వీన్ మాక్సిమా, ప్రధాని మోదీ మధ్య జరిగిన ఈ చర్చలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

# నేడు వరంగల్‌లో జాబ్ మేళా

● 5 వేల ఉద్యోగాల భర్తీకి అవకాశం

వరంగల్, జూన్ 26 (వార్త వేదిక సూర్య):

నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 27న వరంగల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎనఎస్‌డీసీ) ఆధ్వర్యంలో 'వరంగల్ కౌశల్ మహోత్సవ' పేరుతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్‌లోని కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కళాశాల ప్రాంగణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి జాబ్‌మేళా ప్రారంభం కానుందని, ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని సుమారు 5 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని కోరారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఈ మేళా మంచి అవకాశంగా నిలవనుందని పేరొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, సినీనటులు రామ్ పోతినేని, వినాక్షి చౌదరి పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తారు. ఈ ప్రభుత్వం కూడా వారిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటు న్నారు. తమ జీవితాలను రిస్క్‌లో పెట్టి డ్రగ్స్ ముఠాలను పట్టుకుంటున్నారు. డ్రగ్స్ కేసుల్లో దొరికితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని భట్టి హెచ్చరించారు. ఈగల్ ఫోర్స్ సంపూర్ణంగా పనిచేసేలా అన్ని వసతులు కల్పించాం. డ్రగ్స్ కట్టడికి ఎలాంటి కఠిన నిర్ణయమైనా తీసుకుంటాం. తెలంగాణలో పుట్టిపెరగడం ఓ భరోసాగా భావించే పరిస్థితులు కల్పిస్తున్నాం. సమాజంలో పరివర్తన రాకుంటే ఎన్ని చట్టాలు చేసినా ప్రయోజనం శూన్యం. సినీ నటులు ఇచ్చే సందేశం సమాజంలోకి బలంగా వెళ్తుందని భట్టి విక్రమార్క అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రాణాలకు తెగించి, నిరంతరం రిస్క్‌లో పనిచేస్తున్న పోలీస్ అధికారుల, సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగానే అలాంటి ఉద్యోగులకు ప్రత్యేక ఇన్సెంటివ్స్ అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని నమ్ముతూ, డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక అవేర్‌నెస్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా విద్యావ్యవస్థ బలోపేతం, రాష్ట్ర రక్షణ విషయాలలో ప్రభుత్వం ఎంతో కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ రవాణా లేదా వినియోగంలో ఎంతటి పెద్దవారు, ఎంతటి ప్రభావశీలురు ఉన్నా సరే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని భట్టి విక్రమార్క తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చలనచిత్ర రంగానికి చెందిన హీరోలు, హీరోయిన్లు, ఇతర కళాకారులు డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని శిల్పకళా వేదిక నుంచి ఆయన విజ్ఞప్తి చేశారు. సినీ పరిశ్రమలో ఉన్నవారు కూడా సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని, డ్రగ్స్ రహిత



సమాజం కోసం ప్రభుత్వానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం తరపున కఠినమైన చట్టాలు చేస్తున్నప్పటికీ, ప్రజల్లో మార్పు రానంతవరకు ఆశించిన ఫలితాలు రావని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. దేశంలో వరకట్న నిషేధ చట్టం ఉన్నప్పటికీ, అది ఆశించిన స్థాయిలో అమలు కాకపోవడానికి సామాజిక మార్పు లోపించడమే కారణమని ఉదాహరించారు. డ్రగ్స్ నిర్మూలన వంటి కఠినమైన చట్టాలు వంద శాతం విజయవంతం కావాలంటే, చట్టాలతో పాటు సమాజంలో, ప్రజల ఆలోచనా విధానంలో స్పష్టమైన పరివర్తన రావాలని ఆయన ఆకాంక్షించారు.

## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

(మొదటి పేజీ తరువాయి)

డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# మూడ్రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్, జూన్ 26 (వార్త వేదిక సూర్య):

నైరుతి రుతుపవనాలు ఏపీలో విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో భారీ వానలు పడగా.. అమరావతి వాతావరణ కేంద్రం భారీ వర్షసూచన జారీ చేసింది. జూన్ 26వ తేదీన అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పోలవరం, పశ్చిమగోదావరి, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక మిగతా జిల్లాల్లో కూడా పిడుగులతో కూడిన వానలు కురిసే అవకాశముందని, పొలాల్లో ఉండే కూలీలు, రైతులు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. వర్షాలు పడే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని పేర్కొంది. ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. గడిచిన 24 గంటల్లో పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లిలో 5.2 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదవ్వగా.. కృష్ణా జిల్లా గుడివాడలో 3.5 సె.మీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురంలో 3.5 సె.మీ, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో 3.3 సె.మీ, ఏలూరు జిల్లా భీమడోలులో 3 సె.మీల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. ఇక ఏలూరు జిల్లా కైకలూరులో 2.9 సెంటీమీటర్లు, విజయనగరంలో 2.7 సె.మీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో 2.6 సె.మీ, ఎన్టీఆర్ జిల్లా పాలేరు బ్రిడ్జి 2.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక రాయలసీమలో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ఈదురుగాలులు 40-50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. ఇక కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురవనుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగనుంది. ఏపీపై కూడా ఎల్‌నినో ప్రభావం ఉంటుందని, పంటల సాగు విషయంలో ప్రత్యామ్నాయలను ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అటు తెలంగాణలో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. జూన్ 26,278వ తేదీల్లో మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది. ఇక జూన్ 27,28వ తేదీల్లో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో భారీ వానలు కురుస్తాయని తటిపింది. ఇక జూన్ 28,29వ తేదీల విషయానికొస్తే.. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించింది.

# 235కు చేరిన మృతుల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం ప్రకారం, ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40 వేల మంది ఆచూకీ తెలియడం లేదు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. రాజధాని కారకాస్‌తో పాటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో భూప్రకంపనలు సంభవించినప్పటికీ, తీర ప్రాంత నగరమైన లా గువేరాలో అత్యధిక నష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి అక్కడి పరిస్థితి దయనీయంగా మారింది. ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల వివరాల ప్రకారం, లా గువేరాలో 100కు పైగా భవనాలు పూర్తిగా కూలిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించడం, వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం అత్యంత క్లిష్టంగా మారిందని వారు తెలిపారు. భారీ కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు ప్రత్యేక యంత్రాలను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సుమారు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా నేలమట్టమైనట్లు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విపత్తు సమయంలో తమ దేశానికి అండగా నిలిచిన ప్రపంచ దేశాలకు డెల్సీ రోడ్రిగ్స్ కృతజ్ఞతలు తెలిపారు. మానవతా దృక్పథంతో సహాయక చర్యల్లో భాగస్వాములవుతున్న అన్ని దేశాలకు వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ప్రపంచ దేశాలు చూపుతున్న సంఘీభావం తమకు ఎంతో ధైర్యాన్ని ఇస్తోందని ఆమె అన్నారు. భూకంపం అనంతరం సమాచార మార్పిడిని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. అత్యవసర సమాచారాన్ని ప్రజలకు త్వరగా చేరవేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలాలో 'ఎక్స' సామాజిక మాధ్యమ వేదికను మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. 2024లో అప్పటి ప్రభుత్వం ఈ మైక్రోబ్లాగింగ్ వేదికపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, వెనెజువెలాకు అంతర్జాతీయంగా భారీగా సహాయం అందుతోంది. అమెరికా 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని పంపనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు తెలిపింది. స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలు కూడా వైద్య బృందాలు, సహాయక సిబ్బంది, అత్యవసర సామగ్రిని పంపేందుకు ముందుకొచ్చాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని సజీవంగా రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ప్రభుత్వం, బాధితులకు అవసరమైన అన్ని విధాల సహాయాన్ని అందించేందుకు చర్యలు చేపడుతోంది.

## వెనెజువెలాకు భారత్ ఆపన్నహస్తం

న్యూఢిల్లీ, జూన్ 26: భూకంపాలతో అతలాకుతలమైన వెనుజువెలాకు భారత్? ఆపన్నహస్తం అందించింది. ఆపరేషన్? అమిస్టాడ్? పేరుతో ఆ దేశానికి భారీ సహాయక కార్యక్రమాన్ని చేపట్టింది. రెండు వాయుసేన విమానాల్లో సహాయక సామాగ్రి, వైద్యబృందాన్ని పంపింది. ?కు వెనుజువెలాకు సహాయం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ మిషన్?కు 'ఆపరేషన్? అమిస్టాడ్?' అని నామకరణం చేసినట్లు విదేశాంగ మంత్రి జైశంకర్? ఎక్స్? వేదికగా పేర్కొన్నారు.వెనుజువెలాకు అత్యవసర సాయాన్ని అందించేందుకు, భారత వైమానిక దళానికి చెందిన రెండు ప్స-17 విమానాలు ఈ రోజు ఆ దేశానికి బయలుదేరాయి. ఈ సహాయక సామగ్రిలో భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్, 35 టన్నులకు పైగా సహాయక సామాగ్రి, మందులు, వైద్య పరికరాలు ఉన్నాయి. ఈ క్లిష్ట సమయంలో వెనిజులా ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలవడానికి భారతదేశం కట్టుబడి ఉంది" అని జైశంకర్? ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

Follow:
శనివారం
జూన్ 27, జూన్ 2026
సంపుటి : 2 సంచిక : 37
www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

https://epaper.vaarthavedikasurya.com




# ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు ఎస్.ఐ.ఆర్ ఎన్యుమరేషన్ ఫారం అందజేత

**రాజేంద్రనగర్, జూన్ 26 ( వార్త వేదిక సూర్య ) :**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ నివాసంలో ఎస్.ఐ.ఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఎస్.ఐ.ఆర్ ఎన్యుమరేషన్ ఫారాన్ని అందజేశారు. అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అవసరమైన వివరాలను నమోదు చేసి, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరించారు.

ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తూ, వివరాల సేకరణను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలంతా బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించి, ఫారాలను సక్రమంగా పూరించి నిర్ణీత గడువులోగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో ఎంఆర్వో బొమ్మ రాములు, జీహెచ్ఎంసీ అధికారి రాహుల్ రెడ్డి, బీఎల్ఓ మౌనికతో పాటు నాయకులు ప్రేమ్ గౌడ్,ధనుంజయ్, సరికొండ వెంకటేష్ ఇతర బూత్ లెవల్ అధికారులు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



## సిర్సవాడ గ్రామంలో ఐమ్యాక్స్ లైట్ ఏర్పాటు

**వార్తా వేదిక సూర్య :**

తాండూరు మండల పరిధిలోని సిర్సవాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ వాస శ్రీదేవి వేణుగోపాల్ పీర్ల చావిడి దగ్గర నాలుబై వేల విలువైన ఐమ్యాక్స్ లైట్ వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దేయంగా పాలన కొనసాగిస్తునన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ యువకులు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు....

## ఓటు హక్కు వినయోగించుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

**బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్**

**సికింద్రాబాద్, జూన్ 26(వార్త వేదిక సూర్య)**



ఓటు హక్కు వినయోగించుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పలు ప్రాంతాల్లో ఇంటి ఇంటికి తిరుగుతూ బిఎల్ఓ అఖిల తో కలిసి ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అలాగే ఓటరు గుర్తింపు కార్డు వివరాలను పరిశీలించి, కొత్త ఓటరు నమోదుతో పాటు పేర్లు, చిరునామా, ఇతర వివరాల సవరణలు మరియు నవీకరణలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలకు వివరించి, అవసరమైన సహాయాన్ని అందించారు. అదేవిధంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడంతో పాటు, తమ వివరాలను సక్రమంగా నవీకరించుకోవాలని మురారి స్మితా కోటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఓటరు నమోదు ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.

## రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా సదాల వెంకట్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 26 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా శివరాంపల్లికి చెందిన సదాల వెంకట్ రెడ్డిని నియమిస్తూ రాజేంద్రనగర్ నియోజ కవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి నియామక పత్రాన్ని వెంకట్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాజేంద్రనగర్ డివిజన్‌లో కాలనీల వారీగా సభ్యత్వ నమోదు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సభ్యత్వం పొందిన వారికి పార్టీ అందించే ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా వర్తిస్తుందని వెల్లడించారు.

## సర్ కార్యక్రమం పైన ఓటర్లకు అవగాహన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ

**కూకట్ పల్లి 26 (వార్త వేదిక సూర్య)**



సర్ కార్యక్రమం నిర్వహణపై పై పార్టీ నాయకులు బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మహిళా బ్లాక్ అధ్యక్షురాలు మరియు డివిజన్ మహిళా అధ్యక్షురాలతో శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమదుర్గాభవన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై పార్టీ నాయకులకు సలహాలు సూచనలు అందజేశారు. హోటల్ జాబితా సవరణలో నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని నమోదు విషయంలో నాయకులు ఓటర్లకు సహకరించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ మీ డివిజన్ల లో ప్రతి వ్యక్తి ఓటు నమోదయ్యేలా చూడాలని సూచించారు.

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారం సక్రమంగా పూరించండి..

## ఓటు హక్కును పరిరక్షించుకోండి

**రాజేంద్రనగర్,జూన్ 26 (వార్త వేదిక సూర్య ) :**




భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి వివరాలతో పూరించి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)కు అందజేయాలని ఎన్నికల అధికారులు సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించడంతో పాటు అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యమని తెలిపారు.

ఎన్యూమరేషన్ ఫారాన్ని మూడు భాగాలుగా రూపొందించారు. మొదటి భాగంలో ఓటరుకు సంబంధించిన పేరు, తండ్రి లేదా భర్త పేరు, వయస్సు, లింగం, చిరునామా వంటి వ్యక్తిగత వివరాలు ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని జాగ్రత్తగా పరిశీలించి ఏవైనా తప్పులు ఉంటే సరిచేయాలి. అలాగే ఫారం కుడివైపున ఉన్న గడిలో ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజు రంగు ఫోటోను అతికించాలి. రెండో భాగంలో ఓటరు తన పుట్టిన తేదీ, జన్మస్థలం, తల్లిదండ్రుల వివరాలు, కుటుంబ వివరాలను నమోదు చేయాలి. ముఖ్యంగా 2002 నాటి ఓటర్ల జాబితాలో నమోదైన తండ్రి, తల్లి, తాత లేదా నాయనమ్మలలో ఎవరి వివరాలైనా అందుబాటులో ఉంటే వాటిని తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ 2002 ఓటర్ల జాబితాలో వివరాలు అందుబాటులో లేకపోతే, భారత పౌరసత్వం మరియు ఓటరు అర్హతను నిర్ధారించే అవసరమైన పత్రాల వివరాలను పొందుపరచాలి. అవసరమైన చోట ఆధార్, జనన ధృవీకరణ పత్రం, విద్యా ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఎన్నికల సంఘం సూచించిన ఇతర పత్రాల ప్రతులను జతచేయాలి. మూడో భాగంలో ఉన్న స్వీయ ప్రకటనను పూర్తిగా చదివి అందులో పేర్కొన్న వివరాలు సరైనవేనని ధృవీకరిస్తూ తేదీ, స్థలం నమోదు చేసి సంతకం చేయాలి. అనంతరం ఫారంతో పాటు అవసరమైన అన్ని పత్రాల ప్రతులను జతచేసి సంబంధిత బీఎల్ఓకు నిర్ణీత గడువులోగా అందజేయాలి. ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా, స్పష్టంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా పూరించి సమర్పించడం ద్వారా ఓటరు జాబితాలో పేరు నిరంతరంగా కొనసాగడంతో పాటు భవిష్యత్తులో ఓటు హక్కు వినియోగంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌పై విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతాం



## గడ్డం శేఖర్ యాదవ్ హెచ్చరిక

**రాజేంద్రనగర్, జూన్ 26 ( వార్త వేదిక సూర్య ) :**

ప్రజా క్షేత్రంలో నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, ప్రజాపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం నర్కూడ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం ఆలస్యంపై ప్రతిపక్షాలు చేపట్టిన రాస్తారోకోను ఖండిస్తూ గ్రామ ఉపసర్పంచ్ నీరటి మహేష్ ముదిరాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, స్వలాభం కోసం ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రతిపక్ష నాయకులు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మొదట రూపొందించిన ప్రణాళికలో మార్పులు చేసి, ఇరిగేషన్ మరియు ఆర్ అండ్ బి అధికారుల సాంకేతిక సూచనల మేరకు పానాది వద్ద వంతెన నిర్మాణం చేపట్టాల్సి రావడంతో పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. రెండు చోట్ల కొద్దిదూరం రోడ్డు పనులు మిగిలి ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆర్ అండ్ బి ఏఈ విజయ్, కాంట్రాక్టర్ నాగరాజు మరో పది రోజుల్లో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. రోడ్డు కోసం ధర్నాలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులు ఇప్పటివరకు ఎమ్మెల్యేను, అధికారులను లేదా మంత్రులను కలిసి వినతిపత్రం ఇచ్చారా అని ప్రశ్నించారు. అవగాహన లేకుండా ధర్నాలు చేస్తే ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఇటీవల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయలేదన్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోనే రెండు వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, నర్కూడ గ్రామంలో 125 ఇండ్లు మంజూరై ఇప్పటికే 45 పూర్తయ్యాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి కోట్ల రూపాయల విలువైన పనులు చేపట్టినట్లు చెప్పారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో శంషాబాద్ మండలంలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేసిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ



హయాంలో శంషాబాద్--షాబాద్, అప్పా జంక్షన్--తాండూర్ రహదారి విస్తరణ పనులు వేగంగా కొనసాగు తున్నాయని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, విద్యుత్, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు వంటి సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్‌కు, కేటీఆర్‌కు కాలం చెల్లిపోయిందని, వాస్తవాలు తెలుసుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని, ప్రతిపక్షాల దాడులకు తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్కూడ, చౌదర్‌గూడ ఉపసర్పంచ్‌లు నీరటి మహేష్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, తొంట అశోక్, హిరేకార్ శివాజీ, లింగం బిక్షపతి, చౌట రాజు, గూడెపు లక్ష్మణ్, లింగం నవీన్, రక్షిత్, గుండాల విశ్వనాథం, నీరటి అశోక్, మామిళ్ల మల్లేష్, జాఫర్ భాయ్, విష్ణు, గుండాల డీజే మహేష్, కాలిము భాయ్, జగన్, జగదీశ్, సాయినాథ్, టిల్ పాండు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.





## సిసి రోడ్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, జూన్ 26(వార్త వేదిక సూర్య)**

బౌద్ధనగర్ డివిజన్ రోడ్ నెంబర్ 06 లో జరుగుతున్న సిసి రోడ్ పనులను శుక్రవారం మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని రోడ్ నెంబర్ 02 లో మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఎన్యూమరేటర్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి బూత్ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లాలి

**- కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్**

**- జాతీయ అధ్యక్షుడి పర్యటన విజయవంతానికి సమష్టిగా కృషి చేయాలి**

**రాజేంద్రనగర్, జూన్ 26 ( వార్త వేదిక సూర్య ) :**





బండ్లగూడ జాగీర్‌లో మహాలింగం నివాసంలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం బండ్లగూడ జాగీర్ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ, ఈ నెల 28, 29, 30 తేదీల్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణ పర్యటన నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 28న శంషాబాద్‌లో జరగనున్న రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఎస్ఐఆర్ సర్వే నేపథ్యంలో బీఎల్ఏలు, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో భీమార్జున్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ యాదవ్, మల్లారెడ్డి, మహాలింగం, నర్సింగ్ రావు, శ్రీధర్ రెడ్డి, వెంకటేష్, సాయి యాదవ్, భాగ్య, అభినయ్, నాగరాజు, భగవంత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఈగ లక్ష్మణ్, గోపాల్ తదితర నాయకులు, బీఎల్ఏలు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జూన్ 27, జూన్ 2026
సంపుటి : 2 సంచిక : 37
Follow:

## ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో

# కమ్యూనిస్టులదే కీలక పాత్ర

### కూనంనేని సాంబశివరావు

రాజేంద్రనగర్, జూన్ 26 ( వార్త వేదిక సూర్య ) :

సమాజంలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడం, మూఢనమ్మకాలను నిర్మూలించడం కమ్యూనిస్టు ఉద్యమం ప్రధాన లక్ష్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు.

శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ఆధునిక మానవ జాతి మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయని, మత విశ్వాసాల కంటే శాస్త్రీయ పరిశోధనల ఆధారంగానే వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు.




దేశ, ప్రపంచ రాజకీయ పరిణామాల నేపథ్యంలో సామ్రాజ్యవాద, కార్పొరేట్ విధానాలు శ్రామిక వర్గంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, కార్మికులు, రైతులు, యువత, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం వామపక్ష ఉద్యమాలు నిరంతరం పోరాడు తున్నాయని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించిన ఆయన, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెరుగుతున్న నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో వైఫల్యం, ప్రజాస్వామ్య హక్కులను బలహీనపరిచే చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించిన హక్కులను నిర్వీర్యం చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను (నాలుగు నల్ల చట్టాలు) వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ చట్టాల వల్ల పని గంటలు పెరగడం, ఉద్యోగ భద్రత తగ్గడం, ట్రేడ్ యూనియన్ హక్కులు పరిమితం కావడం, యాజమాన్యాలకు అధిక అధికారాలు లభించడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయని ఆరోపించారు.

కార్మికులు, రైతులు, యువత, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, రాజ్యాంగ విలువలు, లౌకిక ప్రజాస్వామ్యం, శాస్త్రీయ దృక్పథం, సామాజిక న్యాయం, సమానత్వ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఉదయం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్, మధ్యాహ్నం ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగ్ నరసింగరావు ప్రతినిధులకు బోధించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కె. రామస్వామి, బుద్ధుల జంగయ్య, టి. రామకృష్ణ, ముత్యాల యాదిరెడ్డి, ఓరుగంటి యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### బండ్లగూడ కళామందిర్ సిల్క్‌లో అవగాహన సదస్సు

### పాల్గొన్న రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్

రాజేంద్రనగర్, జూన్ 26 ( వార్త వేదిక సూర్య ) :



యువతను, సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిపై ప్రతి ఒక్కరూ పోరాడాలని రాజేంద్రనగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పిలుపునిచ్చారు. శుక్రవారం బండ్లగూడలోని 'కళామందిర్ సిల్క్' షాపింగ్ మాల్ ప్రాంగణంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాలపై స్థానికులకు, మాల్ సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. క్షణికానందం కోసం డ్రగ్స్ వైపు ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రజలందరూ పోలీసులకు సహకరిం చాలని, ఎక్కడైనా అనుమానాస్పదంగా మాదకద్రవ్యాల విక్రయాలు జరిగితే వెంటనే సమాచారం అందించాలని కోరారు.?ఈ అవగాహన కార్యక్రమంలో కళామందిర్ సిబ్బంది, స్థానికులు సుమారు 100 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ఈ సందర్భంగా వారంతా ప్రతిజ్ఞ చేశారు.

## పలువురికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శ

దేవరకొండ జూన్ 26 (వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ మండలం రత్య తండాకు చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు వడత్య గణేష్ కుమారుడు వడత్య సిదార్థ్,పెద్ద తండాకు చెందిన రమావత్ లక్ష్మణ్ లు వేరు వేరు రోడ్డు ప్రమాదం లో గాయపడ్డారు.దేవరకొండ పట్టణంలోని సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వడత్య సిదార్థ్ నీ,రాములు నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమావత్ లక్ష్మణ్ నీ దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ రామావత్ నర్సింహ,చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్, బొడ్డుపల్లి కృష్ణ,వడత్య బాలు,ముదిగొండ హరిదాస్,పగిడిమర్రి నాగరాజు ,రాజు, తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల సమయస్ఫూర్తి

### గంటలోనే తండ్రి చెంతకు చేరిన మూడేళ్ల బాలుడు!

### వాట్సాప్ గ్రూపుల ద్వారా చిన్నారి గుర్తింపు

### ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు, అత్తాపూర్ పోలీసులకు కృతజ్ఞతలు

రాజేంద్రనగర్, జూన్ 26 ( వార్త వేదిక సూర్య ) :





నవయం నవ్వార్తితో వ్యవహరించిన అత్తాపూర్ పోలీసులు.. తప్పిపోయిన ఓ మూడేళ్ల బాలుడిని కేవలం గంట వ్యవధిలోనే సురక్షితంగా తండ్రి చెంతకు చేర్చారు. సాంకేతికతను, సోషల్ మీడియాను సరైన పద్ధతిలో ఉపయోగించి చిన్నారి ఆచూకీ కనిపెట్టిన పోలీసులను స్థానికులు అభినందిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో ముబైర్ ఖురేషి అనే వ్యక్తికి కేశవగిరి మసీదు సమీపంలో ఒంటరిగా తిరుగుతూ ఓ బాలుడు (షేక్ అజాజ్ – 3½ సంవత్సరాలు) కనిపించాడు. బాలుడు ఏడుస్తుండటంతో గమనించిన ముబైర్, వెంటనే అతడిని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులకు అప్పగించారు. బాలుడి వివరాలు సేకరించేందుకు హెడ్ కానిస్టేబుల్ ఇంతియాజ్, ఏఎస్ఐ కుమార్ తక్షణమే రంగంలోకి దిగారు. బాబు ఫోటోను తీసుకుని స్థానిక పోలీసు వాట్సాప్ గ్రూపులతో పాటు ఎం.ఎం. పహాడీ, 9-నెంబర్, చింతల్‌మెట్, ఇమాద్ నగర్ తదితర స్థానిక కాలనీ గ్రూపులలో విస్తృతంగా షేర్ చేశారు. మరోవైపు బాబు ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సమయంలోనే.. సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో ఫారూఖ్ అనే ఎలక్ట్రీషియన్ ఆందోళనగా పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. అక్కడ ఉన్న బాలుడిని తన కుమారుడిగా గుర్తించాడు. మధ్యాహ్నం ఎం.ఎం. పహాడీలోని నియాజ్ బేగం మసీదుకు నమాజ్ చదవడానికి వెళ్లామని, ఆ సమయంలో బాబును పొరపాటున అక్కడే వదిలేసి వచ్చామని తండ్రి తెలిపాడు. ఇంటికి వచ్చాక బాబు లేకపోవడంతో కంగారుగా వెతుకుతుండగా, స్నేహితుల వాట్సాప్ గ్రూప్‌లో కొడుకు ఫోటో కనిపించడంతో వెంటనే స్టేషన్‌కు వచ్చినట్లు చెప్పాడు. తండ్రి ఫారూఖ్ గుర్తింపు కార్డులను, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పోలీసులు బాలుడిని అతనికి అప్పగించారు. కుమారుడిని చూడగానే తండ్రి కన్నీటి పర్యంతమయ్యాడు. గంట వ్యవధిలోనే తన బిడ్డను క్షేమంగా అప్పగించినందుకు అత్తాపూర్ పోలీస్ సిబ్బందికి ఫారూఖ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందంగా ఇంటికి వెళ్ళిపోయాడు.

# బహిరంగ సభను విజయవంతం చెయ్యాలి



### కాంగ్రెస్ పార్టీ తిప్పర్తి మండల నాయకులు

నల్గొండ టౌన్ జూన్ 26 వార్త వేదిక సూర్య

ఈ నెల 28వ తేదీన నల్గొండ పట్టణంలో మన ప్రియతమ నాయకులు లిగౌరవ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు కావున మన తిప్పర్తి మండలం నుండి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు పాల్గోని విజయవంతం చేయ్యాలని లితిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రాంరెడ్డి పిలుపునిచ్చారు

ఈరోజు తిప్పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాంరెడ్డి గారు మాట్లాడుతు రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన అందరి అభిమాన నాయకుడు మంత్రివర్యులు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి అత్యదిక నిధులను తీసుకువచ్చి నల్లగొండ పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడానిక కృషిచేస్తున్న విషయం మనందరికి తెలిసిందే అని అన్నారు. నల్గొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో నిలపడానికే గౌరవ ముఖ్యమంత్రి నల్లగొండ జిల్లా కేంద్రానికి తీసుకు వస్తున్నారని ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ సమాగ్రాభివృద్ధికి కావలసిన నిదుల మంజూరు గురించి తెలియచేస్తారని అన్నారు.. మన నియోజకవర్గం అభివృద్ధే ప్రాధన లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో ప్రజలను సమీకరించే భాద్యతను ప్రతి కార్యకర్త తీసుకోవాలని అన్నారు

గ్రామాలలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమంలో దీూా లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉంటు మన పార్టీ ఓట్లు పోకుండా కాపాడుకోవాలని సూచించారు

ఈ సమావేశంలో

నల్లగొండ మార్కెట్ కమిటి చైర్మన్ జుకూరి రమేష్, జిల్లా సీనియర్ నాయకులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం సుధీర్, ూఖఎం చైర్మన్ పాశం సంపత్ రెడ్డి, పాదూరి శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచ్ పోరం అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్, మండల వివిధ గ్రామాల సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు ,మాజీ యంపిటిసిలు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గోన్నారు.






## పీర్ల ఉత్సవాల్లో భక్తుల సందడి..

### మత సామరస్యాన్ని చాటిన మొహరం వేడుకలు

రాజేంద్రనగర్, జూన్ 26 ( వార్త వేదిక సూర్య ) :

నార్సింగి సర్కిల్ పరిధిలోని నెక్నాపూర్, మణికొండ, ఉప్పలగూడ ప్రాంతాల్లో మొహరం (పీర్ల) పండుగ వేడుకలు ముస్లిం సోదరులు, మత పెద్దల ఆధ్వ ర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వ హించారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పీర్లకు నివాళులర్పించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మొహరం పండుగ కేవలం ఒక మతానికి మాత్రమే సంబంధించి నది కాదని, హిందూ--ముస్లిం సోదరభావానికి, మత సామరస్యానికి ప్రతీకగా శతాబ్దాలుగా కొనసాగుతున్న పండుగ అని పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ఐక్యత, సౌభ్రాతృ త్వాన్ని చాటిచెప్పే ఈ వేడుకలు సమాజంలో శాంతి, సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణ రెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ బషీర్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు గంగాధర్, దస్తగిరి తదితరులు పాల్గొని ముస్లిం సోదరులకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు

రాజేంద్రనగర్, జూన్ 26 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ 122వ డివిజన్ పరిధిలో భగత్ సింగ్ శాఖ, కిస్మత్‌పూర్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలకృష్ణ నగర్ భౌతిక్ మాట్లాడుతూ, హిందూ సామ్రాజ్య స్థాపన వెనుక ఉన్న చారిత్రక పోరాటాలను గుర్తు చేశారు. ముఖ్యంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశ రక్షణ, హిందూ ధర్మ పరిరక్షణ కోసం చేసిన సేవలను కొనియాడారు. అలాంటి మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే హిందూ సామ్రాజ్య వారసత్వాన్ని నేడు స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యనిర్వాహక సభ్యుడు, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్‌తో పాటు కిస్మత్‌పూర్ భగత్ సింగ్ శాఖ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి : మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, జూన్ 26(వార్త వేదిక సూర్య)



ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని మాజీ బిఎల్ఓ, బిఎల్ఏ తో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎన్యూమరేషన్ ఫారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలియజేస్తూ అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడం, మరణించిన వారి లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేరును తొలగించడం, అలాగే ఓటరు వివరాల్లో పొరపాట్లను సవరించడం కోసం ఈ ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు.




## ఒకే కుటుంబానికి చెందిన నలుగురి హత్య కేసులో ..

# నిందితుల అరెస్ట్, రిమాండ్

### నల్గొండ ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ జూన్ 26 వార్త వేదిక సూర్య

మృతురాలి అక్క కూతురు, అల్లుడు మరియు అతని స్నేహితుడు వ్యక్తిగత కక్షలు, డబ్బు, బంగారు ఆభరణాల కోసమే కుట్ర పన్ని హత్యలు చేసినట్లు నిర్ధారణ

నిందితుల నుండి ఒక మహీంద్రా మరాజో (మ్ఖిత్ఖిఓఓశీ) కారు, రూ. 3,004,000 నగదు, హత్యకు ఉపయోగించిన కత్తి (జమ్మి), మూడు సెల్ ఫోన్లు, ఐదు తులాల కరిగించిన బంగారు ముద్ద, ల్యాండ్ మరియు బ్యాంక్ పత్రాలు స్వాధీనం.లి

జతీ.చీశీ. 161/2026 ఖ/ం 103(1) దీచీూ శీట ూూ చ్ఖిశ్రీస్త్రశీఅఖు × ఱశీఞఅ.

కేసు వివరాలు

నల్గొండ పట్టణంలోని తెలంగాణ కాలనీ, సాగర్ రోడ్డులో తేదీ: 22.06.2026 రోజున సాయంత్రం 06:00 గంటల సమయంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు (04) సభ్యులు ఇంట్లోనే చనిపోయి, మృతదేహాలు కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సీనియర్ అధికారుల ఆదేశానుసారం తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం, ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో దర్యాప్తు ప్రారంభించారు

ఇది ఆత్మహత్యా లేక ఎవరైనా హత్య చేసి పారిపోయారా అనే కోణంలో దర్యాప్తు చేయడానికి డి.ఎస్.పి కె. శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, మరియు సీసీఎస్ (జజూ) సిబ్బందితో కలిపి మొత్తం ఏడు (07) ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు చుట్టుపక్కల వారిని విచారించి, సీసీటీవీ (జజుఎ) ఫుటేజ్ మరియు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా కీలక సాక్ష్యాలను సేకరించాయి. ఈ రోజు నమ్మదగిన సమాచారం మేరకు నిందితులను నార్కట్‌పల్లి ఫ్లైఓవర్ వద్ద అదుపులోకి తీసుకుని, పంచుల సమక్షంలో విచారించగా నేరం అంగీకరించారు.

నిందితుల వివరాలు

ూ-1) సయ్యద్ అస్లాం (ూఎఎఎ ూంశ్రీఖఎ), తండ్రి: అక్బర్, వయస్సు: 28 సం॥, వృత్తి: టాక్సీ డ్రైవర్, నివాసం: పుకత్ నగర్, గండిపేట, హైదరాబాద్.

ూ-2) తబస్సుం (ఖిఖింంబఎ), భర్త: సయ్యద్ అస్లాం, వయస్సు: 28 సం॥, వృత్తి: గృహిణి, నివాసం: ఫుకత్ నగర్, గండిపేట, హైదరాబాద్.

ూ-3) మహమ్మద్ సోహైల్ (వీశీష్టుఎఎఎఎ ూశీష్టుఅశ్రీ), తండ్రి: షానవాజ్, వయస్సు: 26 సం॥, వృత్తి: ఆటో డ్రైవర్ ఌ కార్ మెకానిక్, నివాసం: గౌస్ నగర్, బండ్లగూడ, హైదరాబాద్.

ూ-4) హేమంత్ కుమార్ (ఎఎఖిఖత్ప్ర ఖబఖిఖితీ), తండ్రి: హరిరామ్ ప్రజాపతి, వయస్సు: 28 సం॥, వృత్తి: వ్యాపారం (శ్రీ బాలాజీ జ్యువెలరీ షాప్, సరూర్ నగర్), నివాసం: ఇ.నెం. 16-11-511/ఐ/124, ఎం.సి.హెచ్ పార్క్ దగ్గర, శాలివాహన కాలనీ, దిల్ షుక్ నగర్, హైదరాబాద్

నేరానికి గల కారణాలు ఌ దర్యాప్తులో తేలిన విషయాలు

నిందితుడైన సయ్యద్ అస్లాం (ూ-1) కార్ డ్రైవర్‌గా పని చేస్తూ, తన భార్య తబస్సుం (ూ-2) తో కలిసి గండిపేటలో నివాసం ఉంటున్నాడు. అస్లాం గత కొంతకాలంగా జల్సాలకు అలవాటు పడి విపరీతంగా అప్పులు చేయడంతో భార్యాభర్తలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ క్రమంలో తబస్సుం తల్లి తహేరా బేగం యొక్క స్వంత చెల్లెలు అయిన హసీనా (మృతురాలు) దగ్గర ఏడాది క్రితం అస్లాం లక్ష రూపాయలు అప్పుగా తీసుకుని వడ్డీ చెల్లిస్తున్నాడు. (మృతురాలు హసీనా నల్గొండ పట్టణంలోని ఆదిత్య స్కూల్‌లో ప్రైవేట్ టీచర్‌గా పని చేసేది. ఆమె మూడవ వివాహం సుల్తాన్ (45 సం॥, బ్యాగుల షాప్ ఉద్యోగి) తో జరిగింది. వారు సుల్తాన్ పిల్లలైన ముజమ్మిల్ (20 సం॥), అఫ్రూరా (12 సం॥) లతో కలిసి తెలంగాణ కాలనీలో నివసిస్తున్నారు).




ఇటీవల అస్లాం భార్య గర్భవతి కావడంతో పాటు, కొత్త కారు కొనుగోలు చేయడానికి మరో లక్ష రూపాయలు అప్పు ఇవ్వాలని హసీనాను అడిగాడు. దానికి హసీనా నిరాకరిస్తూ.. "పాత అప్పుకే వడ్డీ సరిగా కట్టడం లేదు, నీకెందుకు ఇవ్వాలి?" అని అవమానకరంగా మాట్లాడటమే కాకుండా, ఇచ్చిన పాత బాకీని కూడా వెంటనే తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేసింది. దీనిపై అస్లాం, తబస్సుంలు హసీనా కూతురైన బుష్రాను సంప్రదించగా.. ఆమె కూడా తన తల్లి (హసీనా) తనకు ఎలాంటి ఆర్థిక సహాయం చేయడం లేదని, మొత్తం సుల్తాన్ పిల్లలైన ముజమ్మిల్, అఫ్రూరాలకే పెడుతోందని, ఇంట్లో చాలా డబ్బు, బంగారం ఉన్నాయని సమాచారం ఇచ్చింది.

మరోవైపు, 2013 లో హసీనా మొదటి భర్త సుజాత్ పెట్టిన కేసులో తబస్సుం తల్లి తహేరా బేగం జైలుకు వెళ్లడానికి హసీనానే కారణమనే పాత కక్ష కూడా ఉంది. తమకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మానవత్వంతో సహాయం చేయడం లేదనే కోపంతో.. ఎలాగైనా హసీనా ఇంట్లో దొంగతనం చేయమని తబస్సుం తన భర్త అస్లాంకు సూచించింది. దీంతో ఈ ఏడాది ఫిబ్రవరి 28న అస్లాం, అతని స్నేహితుడు సోహైల్ (ూ-3) కలిసి మధ్యాహ్నం సమయంలో హసీనా ఇంట్లో ఎవరూ లేనిది చూసి, తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అయితే అక్కడ ఎలాంటి డబ్బు, వస్తువులు దొరకకపోవడంతో, కోపంతో అస్లాం గోడలకు కోడిగుడ్లు పగులగొట్టి పారిపోయాడు.

ఆర్థిక సమస్యలు మరింత ఎక్కువ కావడంతో, హసీనా కొత్త ఇల్లు కొనడానికి బ్యాంకులో రూ. 2,25,000/- ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఖీఐ) చేసిందని, ఇంట్లో 10 తులాల బంగారం, నగదు ఉన్నాయని అస్లాం దంపతులు తెలుసుకున్నారు. హసీనా ఎప్పుడూ తన ఒంటిపైనే (బట్టల్లో) బంగారం దాచుకుంటుందని, ఆమెను చంపితేనే బంగారం దొరుకుతుందని పథకం వేశారు. ఇందుకోసం అస్లాం యూట్యూబ్ (శీఖబఎఎ) లో "హత్య చేసి దొరకకుండా ఉండటం ఎలా?", "హత్య చేసిన తర్వాత శవాలు ఎన్ని రోజులకు కుళ్లిపోతాయి?", "పోలీసులకు దొరకకుండా ఎలా తప్పించుకోవాలి?" వంటి వీడియోలు చూసి పక్కా స్కెచ్ వేశాడు

ప్రణాళిక ప్రకారం, ఈ నెల 19వ తేదీ సాయంత్రం 07:00 గంటలకు గండిపేట నుండి తన మహీంద్రా మరాజో కారులో, వెంట ఒక జమ్మి కత్తిని తీసుకుని నల్గొండకు చేరుకున్నాడు. రాత్రి సుల్తాన్ ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి, కిరాయి పని మీద నల్గొండకు వచ్చానని, రాత్రి 11:00 గంటలకు మీ ఇంటికి వస్తానని చెప్పాడు. కానీ వారు సరిగా స్పందించకపోవడంతో పాటు ఆ తర్వాత ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు. దీంతో మరింత కక్ష పెంచుకున్న అస్లాం, సాగర్ రోడ్డు అవుట్ స్కర్ట్స్‌లో వేచి చూసి, అర్ధరాత్రి సుమారు 02:00 గంటల సమయంలో కాంపౌండ్ గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించి నక్కి ఉన్నాడు.

తెల్లవారుజామున సుమారు 05:00 గంటల సమయంలో హసీనా ఇంటి తలుపు తీసుకుని బయటకు రాగానే, గుమ్మం దగ్గర దాక్కున్న అస్లాం ఒక్కసారిగా ఆమె మెడపై కత్తితో దాడి చేశాడు. ఆమె కేకలు వేస్తూ రక్తపు మడుగులో పడిపోయింది. ఆ కేకలు విని బయటకు వచ్చి తప్పించుకోవడానికి ప్రయత్నించిన సుల్తాన్‌ను పట్టుకుని అతని మెడపై కూడా కత్తితో దాడి చేశాడు. అనంతరం నిద్ర లేచి భయంతో పారిపోతున్న ముజమ్మిల్‌పై దాడి చేయగా, ముజమ్మిల్ తన వద్ద ఉన్న ఐరన్ రాడ్ (షీకు)తో ప్రతిదాడి చేశాడు. ఈ పెనుగులాటలో అస్లాం ఎడమచేతి చూపుడు వేలికి రక్తగాయమైంది, అలాగే రెండు కాలి పాదాలకు గాయాలయ్యాయి. అయినప్పటికీ అస్లాం ముజమ్మిల్‌ను నరికి చంపాడు

ఆ సమయంలో బెడ్‌రూమ్‌లో ఉన్న సుల్తాన్ చిన్న కుమార్తె అఫ్రూరా (12 సం॥) భయంతో మంచం కింద దాక్కుంది. ఆమె తనను చూసిందని, బయటకు చెబితే తను దొరికిపోతానని భావించిన అస్లాం.. సాక్ష్యం లేకుండా చేయడం కోసం అఫ్రూరాను మంచం కింద నుండి బయటకు లాగి, మెడపై కత్తితో బలంగా పొడిచి చంపేశాడు. నలుగురూ చనిపోయారని నిర్ధారించుకున్న తర్వాత, బీరువాలోని 5 తులాల బంగారు ఆభరణాలు, ల్యాండ్ మరియు బ్యాంక్ పత్రాలను దొంగిలించాడు. బయట పడి ఉన్న ముగ్గురి మృతదేహాలను ఎవరూ చూడకుండా ఉండేందుకు వాటిపై చద్దర్లు, చాపలు కప్పి, ఇంటి గేటుకు తాళం వేసి తన కారులో హైదరాబాద్ పారిపోయాడు

తేదీ: 22.06.2026న తన స్నేహితుడైన సోహెల్ (ూ-3) సహాయంతో ఆ బంగారు ఆభరణాలను దిల్ షుక్ నగర్‌లోని శ్రీ బాలాజీ జ్యువెలర్స్ యజమాని హేమంత్ కుమార్ (ూ-4) వద్ద తాకట్టు పెట్టాడు. అందుకు ప్రతిఫలంగా రూ. 5,30,000/- (రూ. 4 లక్షలు నగదు రూపంలో, రూ. 1,30,000/- బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా) తీసుకుని పోలీసులకు దొరకకుండా తిరుగుతున్నట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు

లిస్వాధీనం చేసుకున్న సొత్తు

నగదు: రూ. 3,00,000/-

ఐదు (05) తులాల బరువు గల కరిగించిన బంగారు ముద్ద.

మహీంద్రా మరాజో కారు (నెంబర్: ూ-07-ఖఎ-9197).

సెల్ ఫోన్లు: 3.

హత్యకు ఉపయోగించిన కత్తి (జమ్మి).

రక్తపు మరకలు ఉన్న నిందితుడి బట్టలు.

ల్యాండ్ డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ పత్రాలు.

ఇట్టి కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, కేవలం 3 రోజుల్లోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను పట్టుకున్న నల్గొండ డి.ఎస్.పి కె. శివరాం రెడ్డి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి టూ టౌన్ ఇన్స్పెక్టర్ రాఘవరావు సీసీఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి జితేందర్ రెడ్డి రూరల్ ఎస్సై శివప్రసాద్ , టూ టౌన్ ఎస్సై సైదాబాబు నకిరేకల్ ఎస్సై వీరబాబు అలాగే సీసీఎస్ బృందం సభ్యులైన విష్ణు వర్ధనగిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, వైదుపాషా, సాయి శివరాజ్ మరియు నల్గొండ టౌన్ పోలీస్ సిబ్బందిని నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులను ప్రకటించారు.



## గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు చారిత్రాత్మకం

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ జూన్ 26 (వార్త వేదిక సూర్య ):-



"ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర -- ఎస్టీ రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో" భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, విద్యా మరియు ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేసి చరిత్ర సృష్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. దూరదృష్టి కలిగిన నాయకత్వంతో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే గిరిజన సమాజానికి అభివృద్ధి ద్వారాలు తెరుచుకున్నాయని పేర్కొన్నారు

గిరిజనులకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందంజలో నిలిచిందని, అందుకే రిజర్వేషన్ల స్వర్ణోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్య, ఉపాధి, గృహ నిర్మాణం, మౌలిక వసతులు మరియు సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గిరిజనుల అభివృద్ధి, ఆత్మగౌరవం మరియు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని, ప్రతి గిరిజన కుటుంబం అభివృద్ధి చెందే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## 20వ వార్డులో శుద్ధి జలాల ( ఆర్ ఓ ) ప్లాంట్ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

దేవరకొండ జూన్ 26 (వార్త వేదిక సూర్య ):-





దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు జన్మదినాన్ని పురస్కరించుకొని, దేవరకొండ పట్టణంలోని 20వ వార్డులో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుద్ధి జలాల ( ఆర్ ఓ ) ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు

ఈ సందర్భంగా కేవలం రూ.5కే 20 లీటర్ల స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించే ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. వారితో పాటు దేవరకొండ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాష్ట్ర సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్..**

దేవరకొండ జూన్26 (వార్త వేదిక సూర్య ):-



ఈ నెల 28,29,30 న జరగబోయే రాష్ట్ర సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కుల వివక్ష పోరాటకమిటీ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్ కోరారు.శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 28,29, 30 తేదీలలో హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శిక్షణ తరగతులు జరుగుతాయని ఈ తరగతులకు రాష్ట్రం నలుమూలల నుండి ఎంపికైన 500 మంది సామాజిక కార్యకర్తలు హాజరవుతారని అదేవిధంగా శిక్షణ తరగతుల కార్యక్రమంలో రాజ్యాంగం కల్పించిన హక్కులు రిజర్వేషన్లు జీవోలు చట్టాల గురించి మరియు కులం, ఆర్థిక, దోపిడి తదితర అంశాల పట్ల చర్చించడంమరియు సామాజిక కార్యకర్తలకు తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రాజశేఖర్, అంతటి శ్రీనయ్య మారుపాక కృష్ణయ్య ,మండల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## పర్మిషన్ లేని స్కూల్ పై చర్యలు తీసుకోవాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నల్లగొండ బ్యూరో, జూన్ 26 (వార్తా వేదిక సూర్య )

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ చాంపియన్ స్కూల్ కు 7 వ తరగతి వరకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, గత విద్యా సంవత్సరం నుంచి ఈ విద్యా సంవత్సరం లో కూడా 8, 9, 10 తరగతులకు అడ్మిషన్లు తీసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

గత విద్యా సంవత్సరంలో కూడా అనుమతి లేకుండానే 8 వ తరగతి అడ్మిషన్లు తీసుకుని, గ్రామీణ ప్రాంత విద్యార్థులను అర్బన్ స్కూల్ విద్యార్థులుగా నమోదు చేశారని పేర్కొన్నారు. దీంతో ఆ విద్యార్థులకు కలిగిన నష్టానికి బాధ్యులు ఎవరో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులకు తప్పుడు హామీలు ఇస్తున్న స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలాగే తగిన గుర్తింపు పొందే వరకు 8, 9, 10 తరగతులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా, ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ స్కూల్‌కు సహకరిస్తున్నారని ఆరోపిస్తూ, మండల విద్యా అధికారి నోముల యాదగిరిని సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.

జిల్లా విద్యాశాఖ అధికారులు పేద, మధ్యతరగతి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడుతున్నారా, లేక ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి మద్దతు ఇస్తున్నారా అనే విషయంపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆయన కోరారు.

## మొహరం పండుగ మత సమరస్యానికి ప్రతీక

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**సవారెత్తి ప్రజలను ఉత్తేజపరిచిన ఎమ్మెల్సీ**

గట్టుప్పల.జూన్.26.వార్త వేదిక సూర్య:





మొహరం పండుగ సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. పరిధిలోని ఇడికూడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పండుగ వేడుకల్లో పాల్గొని సవారెత్తి ప్రజలను ఉత్తేజపరిచారు. సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ పీర్ల పండుగ హిందూ ముస్లింలు ఐక్యమత్యంగా ఉంటూ ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద ఎండి ఘని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏఎంసీ డైరెక్టర్ నలపరాజు రామలింగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కదారి లక్ష్మణ్ యాదవ్, సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు బండమీది వెంకన్న సిహెచ్ ఉషయ్య, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకుడు ప్రవీణ్, అన్నపాక రాజీవ్ తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జూన్ 27, జూన్ 2026
సంపుటి : 2 సంచిక : 37
Follow:

# ఎంజీయూ అక్రమ అవుట్సోర్సింగ్ నియామకాలపై స్పందించాలి

### లేకుంటే సీఎం పర్యటన అడ్డుకుంటాం

### ఎంజీయూ అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు (ఎంఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ)



నల్లగొండ బ్యూరో, జూన్ 26 (వార్తా వేదిక సూర్య )

ఈ నెల 28 న నల్గొండ జిల్లా పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంజీయూ అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం, యూనివర్సిటీల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవల జరిగిన నియామకాలపై వచ్చిన ఆరోపణలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, పారదర్శకంగా విచారణ జరిపించాలని ఎంజియూ అక్రమ నియామకాల్లో మాదిగ సామాజిక వర్గానికి తీవ్రమైనటువంటి అన్యాయం జరిగిందని తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ విసి రిజిస్ట్రార్ కి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన తమ గోడును పట్టించుకునే వారు కరువయ్యారని సీఎం రేవంత్ రెడ్డి స్పందించి న్యాయం చేయాలని తెలిపారు. రోస్టర్, రిజర్వేషన్ నిబంధనలు సక్రమంగా అమలయ్యాయా లేదా అనే అంశాన్ని స్వతంత్ర సంస్థతో విచారించి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పన, ఖాళీ పోస్టుల భర్తీ, విద్యార్థుల సమస్యల పరిష్కారం, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ పర్యటన సందర్భంగా ఈ అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఈ డిమాండ్లపై స్పందించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపట్టి ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎంజీయూ ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు మాచర్ల సుధీర్ మాదిగ, పీడీఎస్‌యూ నాయకులు హర్షవర్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకులు కర్రెం రవికుమార్, వంశీ, విగ్నేష్, వైష్ణవ్, సురేష్,కిరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.






## షాపల్లి గ్రామ శాఖ అధ్యక్షురాలుగా కన్యబోయిన సంతోష్

నల్లగొండ బ్యూరో, జూన్ 26 (వార్తా వేదిక సూర్య )

నార్కెట్ పల్లి మండలం షాపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా అదే గ్రామానికి చెందిన కన్యబోయిన సంతోష్ ను నియమిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షురాలు శ్రావణి నియమక పత్రాన్ని ఆమెకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి జాతీయ ఆర్గనైజర్ సెక్రటరీ ఎరగని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షురాలు మాట్లాడుతూ నియమ్మకానికి సహకరించిన జిల్లా అధ్యక్షురాలతో పాటు జాతీయ ఆర్గనైజర్ సెక్రటరీ, మంత్రి కోమటి వెంకట్ రెడ్డి, ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే వీరేశం ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు పు న్న కైలాస్ నేత, అంబటి సోమన్న లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్మికులకు, మహిళలకు అందు బాటలో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి




### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

నల్లగొండ బ్యూరో, జూన్ 26 (వార్తా వేదిక సూర్య )

డివైఎఫ్ఐ ఆధ్వర్యం లో నల్గొండ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీలను నమ్మి నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిందన్నారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఉద్యోగాల భర్తీ విషయంలో ఎలాంటి చిత్తశుద్ధి చూపకపోవడం వల్ల నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని విమర్శించారు.

ఎన్నికల సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన యూత్ డిక్లరేషన్‌లో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీలను అమలు చేయకుండా మాట మార్చిందని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 19,000 పోలీస్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని, అలాగే ఎన్నికల హామీ ప్రకారం నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

లిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నల్గొండ పర్యటన సందర్భంగా నిరుద్యోగ యువతకు స్పష్టమైన హామీ ఇవ్వాలని మల్లం మహేష్ కోరారులి. రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నిర్దిష్టమైన జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి, నియామకాలపై కాలపరిమితితో కూడిన కార్యాచరణను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నల్గొండ వేదికగా నిరుద్యోగుల ఆశలను నెరవేర్చే విధంగా స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించి, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి కట్టా లింగస్వామి, డివైఎఫ్ఐ నాయకులు గద్దపాటి రఘువరన్,బోగరి సుకుమార్, కొంపెల్లి భరత్,గుణాలపూరి బాలరాజు,మాదాసు రావణ్, యువరాజు,ఎం ఏ బేగ్, నాగయ్య, కార్లపూడి రాము,కోనేటి శివ, ఖమ్మంపాటి ఆంజనేయులు,అనిల్, రవి, సిద్దిక్, కార్తీక్, గోపి తదితరులు పాల్గొన్నారు.




## నల్లగొండ లో ఘనంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం




నల్లగొండ బ్యూరో, జూన్ 26 (వార్తా వేదిక సూర్య )

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సెయింట్ అల్ఫోన్సస్ హై స్కూల్ ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ బాల ఇన్నా విద్యార్థులచే మాదక ద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ చేయించి, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం గవర్నమెంట్ బాలుర జూనియర్ కళాశాల నుండి భాస్కర్ థియేటర్, అంబేద్కర్ విగ్రహం మీదుగా దేవరకొండ రోడ్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు "మత్తు వద్దు -- భవిష్యత్తే ముద్దు", "మత్తుకు నో చెప్పండి -- జీవితానికి యెస్ చెప్పండి", "డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- ఆరోగ్యంగా జీవించండి"వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాంట్ ఫోర్ట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ బాల ఇన్నా,ఎన్‌సీసీ ఇన్‌చార్జ్ దిలీప్ కుమార్, పీ.ఈ.టీ. జయంత్,రాజు,యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు శక్తివంతమైన ఆయుధం.. బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, జూన్ 26 : (వార్తా వేదిక సూర్య )



ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఆ హక్కును సద్వినియోగం చేసుకోవాలని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో 'సర్', బీఆర్ఎస్ సభ్యత్వ నమోదుపై సర్పంచ్ వరలక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

18 ఏండ్లు నిండిన యువత విధిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. అర్హులు ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని చెప్పారు.

# సిటీ బస్ లు నడిపి ఆటో కార్మికుల జీవనోపాదిని దెబ్బతీయొద్దు




### ప్రగతిశీల ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యూ అనుబంధం) డిమాండ్

నల్లగొండ బ్యూరో, జూన్ 26 (వార్తా వేదిక సూర్య )

సిటీ బస్సుల విధానంతో నల్లగొండ పట్టణంలో ఆటో కార్మికుల జీవనోపాదిని దెబ్బతీస్తుందని, ఇప్పటికే ఫ్రీ బస్ సౌకర్యంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఐ.ఎఫ్.టీ యూ జిల్లా అధ్యక్షులు బొంగరాల నర్సింహా, ప్రగతిశీల ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు అన్నారు. నల్లగొండ నగరంలో కత్తుల చంద్రశేఖర్ అధ్యక్షతన ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా కార్యాలయంలో ఆటో యూనియన్ నల్లగొండ నగర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. ఇప్పటికే ఆటో కార్మికులు ఇంటి కిరాయిలు, పిల్లల చదువులు, కుటుంబ పోషణ, అనారోగ్య సమస్యలు, పోలీస్, ఆర్ టీ ఏ చాలండ్లు, ఆటో ఫైనాన్స్ వేధింపులు తదితర సమస్యలతో జీవితాలు కూదేలుమంటున్నాయని అన్నారు. ఈ పరిస్థితులలో నల్లగొండ లాంటి జనాభా తక్కువ ఉన్న అతి చిన్న పట్టణంలో సిటీ బస్ ల తీసుకురావడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రోజురోజుకి నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగాయని అన్నారు. ఆటో స్పేర్ పార్ట్స్ కూడ పెరిగాయని దీశీతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబ భారం పెరిగిన మానసిక ఒత్తిడికి లోనై చాలా మంది కార్మికులు ఆత్మ హత్యలు చేసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం పేరా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిందని, ఈ నేపథ్యంలో జీవనోపాధి కోల్పోతున్న ఆటో కార్మికుల సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు అందిస్తామని నేటికీ అమలు చేయడంలేదని ఏద్దేవా చేశారు.

ఆటో కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసీ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి గారు పునరాలోచన చేసి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. మహిళలకు ఉపాధి కల్పించడం పేరుతో ఆటో కార్మికుల కుటుంబాలను రోడ్డుమీదకు తీసుకురావద్దని అన్నారు. నల్లగొండ లాంటి చిన్న నగరాలలో లోకల్ బస్ సర్వీస్ లు నడపడం కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయడమేనని ఏద్దేవా చేశారు. వెంటనే లోకల్ బస్ సర్వీస్ బస్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆటో కార్మికులతో మంత్రి ఇల్లు ముట్టడిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ, ఆటో కార్మిక నాయకులు కత్తుల చంద్రశేఖర్,జానపాటి శంకర్, రావుల వీరేష్, ఎస్.కే జేమన్ ఆలీ, చౌగోని స్వామి, తుపాకి శ్రవణ్, బూరుగు ఈశ్వర్, కొమ్మగోని లక్ష్మణ్, కత్తుల లింగస్వామి, పొట్లపల్లి రామకృష్ణ, పల్ల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో సర్కార్ చెలగాటం

### ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

### ప్రభుత్వం జీవో నం. 9ని రద్దుచేసే దాకా పోరాటం

### సర్కార్ తీరుపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి ధ్వజం

హైదరాబాద్, జూన్ 26 (వార్తా వేదిక సూర్య ):



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రేవంత్ సర్కార్ చెలగాటమాడుతున్నదని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో పేద పిల్లల కోసం గురుకులాలను ఏర్పాటు చేశారని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నిరంతరాయంగా కొనసాగించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ తెచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నీరుగార్చేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

విద్యావ్యవస్థను ప్రక్షాళన చేస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ 30నెలల పాలనలో అధ్వానస్థితికి చేర్చారని ధ్వజమెత్తారు. ఈ మూడేండ్ల పాలనలో ఒక్క గురుకులాన్ని నిర్మించని సర్కార్.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరిట కాలం వెల్లదీస్తున్నదని దుయ్యబట్టారు. జీవో నం.9 ముసుగులో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు.

30 నెలల కాంగ్రెస్ పాలనలో 30వేల జాబ్‌లు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ కండ్లు తెరిచి జీవో నంబర్9ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థుల ఆగ్రహానికి గురికావాల్సివస్తుందని హెచ్చరించారు. జీవో నం.9ని ఉపసంహరించుకొనే దాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని జీవన్‌రెడ్డి స్పష్టంచేశారు.

## కబ్జాలను అడ్డుకుంటే కత్తులతో దాడి చేస్తరా?.. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం

అమరచింత, జూన్ 26 : (వార్తా వేదిక సూర్య )

కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో చేస్తున్న భూకబ్జాలను అడ్డుకుంటే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కత్తులతో దాడి చేస్తరా? అని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు దాడిలో గాయపడిన వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం జూరాలలోని బీఆర్ఎస్ నాయకుడు నర్సింహులును శుక్రవారం ఆయన పరామర్శించారు.

బాధితుడు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి దాడిచేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని ఎస్సై జయన్నకు ఫిర్యాదు చేశారు. దాడిచేసిన వారిపై కేసు నమోదుచేసి అరెస్టు చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

Follow: ‖ శనివారం ‖ జూన్ 27, 2026 | సంపుటి : 2, | సంచిక : 38

www.vaarthavedhikasurya.com

వార్త వేదిక సూర్య — తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

GENERAL NEWS | యాదాద్రి భువనగిరి | https://epaper.vaarthavedhikasurya.com



# యాంటీ డ్రగ్స్ పై అవగాహన

**మోత్కూరు, జూన్ 26 ( వార్త వేదిక సూర్య):** మదక ద్రవ్యాలకు బానిసైతే ఆరోగ్యం,విద్య కుటుంబం భవిష్యత్ కూడా త్రీవంగా దెబ్బతీస్తాయని మోత్కూరు సీఐ వెంకటేశ్వర్లు,ఏఎస్ఐ వెంకన్న లు అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 22 నుండి 26 వరకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ( రెండు కిలోమీటర్ల మేర ) 2కే రన్ ను గురుకులపాఠశాల విద్యార్థులతో కలిసి చేశారు. అనంతరం మండలంలోని పనకబండ గ్రామంలో యువత కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి విద్య క్రీడలు సత్ప్రవర్తన, వ్యక్తిత్వ వికాసాలపై దృష్టి సారించాలని సూచించారు. మదక ద్రవ్యాలకు వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.







## జూన్ 29న సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు, బహిరంగ సభను జయప్రదం చేయండి

- సిపిఎం

**వలిగొండ :జూన్ 26 ( వార్తావేదిక సూర్య )** జూన్ 29 30 తేదీల్లో మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో జరిగే సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను, జూన్ 29న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్య దర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతు లను ఈనెల 29,30 తేదీల్లో సుంకి శాల గ్రామం లో నిర్వహించడం జరుగు తుం దని ఈ సంద ర్భంగా 29వ తేదీన సుంకి శాల లో జరిగే బహిరంగ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి జహంగీర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొం టున్నారని తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు మండల వ్యాప్తంగా సిపిఎం పార్టీ సభ్యులు 400 మంది హాజరు కానున్నారని ఈ శిక్షణా తరగతుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలు,మరియు స్థానిక సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందన్నారు ఈ శిక్షణా తరగతుల జయప్రదం కోసం ప్రజలు ఆర్థిక,హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి పీర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్య దర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, బూడిద మనమ్మ, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య శీలం ఇందిర, బూడిద సైదులు, పాల్గొన్నారు.



## చలో కొడంగల్ కృతజ్ఞత ర్యాలీని జయప్రదం చేయండి



**వలిగొండ: జూన్ 26 ( వార్తా వేదిక సూర్య ):** వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు తెలంగాణ ఉద్యమకారుల బంధువుగా మారి తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కొరకు కేశవరావు కమిటీ ఏర్పాటు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతగా కొడంగల్ నియోజకవర్గం చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఆదివారం 28 తారీఖున ఉదయం 11 గంటలకు 100 కారులతో కృతజ్ఞత భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ ర్యాలీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బత్తిని రవి,బత్తిని సహదేవ్ గౌడ్, కొండూరు సత్తయ్య, మల్లం వెంకటేశం, బొడిగే సుదర్శన్, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్ , పారుపల్లి నరసింహ,ఎదురుగట్ల పెద్ద యాదగిరి, చిన్న యాదగిరి,పల్లెర్ల రామచంద్రు, ఎదురుగట్ల సందయ్య, ఎదురుగట్ల లక్ష్మయ్య, తెలంగాణ ఉద్యమకారుల మహిళ అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేయాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓదేలు యాదవ్**



**వలిగొండ జూన్ 26 ( వార్తా వేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న తెలంగాణ రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేయాలని రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదెలు యాదవ్ పిలుపునిచ్చారు శుక్రవారం మండల కేంద్రంలో బిసి ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు. సాయిని యాదగిరి మర్రి వెంకన్న పల్లెర్ల రామచందర్ సంగిశెట్టి క్రిస్టఫర్.ఎస్.కె అజ్జులతోపాటు పలువురుకి ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం రాజీవ్ చౌరస్తా వద్ద హలో బీసి. చలో భువనగిరి మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు బొలుగుల నరసింహ ఆ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బందారపు నరసయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు పిట్టల శంకర్ మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొలుసుల శ్రీనివాస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మొహర్రం వేడుకలు



**మోత్కూరు, జూన్ 26 ( వార్త వేదిక సూర్య):** మొహర్రం పండుగను పురస్కరించుకొని శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంతోపాటు మండలంలో అన్ని గ్రామాలలో హిందూ ముస్లింలు కలిసికట్టుగా మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పేర్లను భుజాలపై ఎత్తుకొని డప్పు చప్పులతో గ్రామ వీధుల్లో భక్తి గీతాల మధ్య ఊరేగింపుగా పిల్లలు యువకులు పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పీర్లను ఇంటింటికి తిరుగుతున్న క్రమంలో ప్రజలు పీర్లకు కుడుకలు , దట్టీలు సమర్పిస్తూ తమ కోరికలు, నెరవేరాలని వేడుకున్నారు. మత సామరస్యానికి,సాంప్రదాయలకు ప్రతీకగా నిలుస్తూ మొహర్రం పండగ అంతంత్య వైభవంగా జరుపుకున్నారు.

# ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ హత్యకు కుట్ర!

▸▸ భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని కొనసాగించాలి

▸▸ ఎస్ఎస్‌యు నేత అజయ్ స్వేరో

**మోటకొండూరు,జూన్ 26(వార్త వేధిక సూర్య):–** మాజీ ఐపీఎస్ అధికారి, బహుజన నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు కల్పిస్తున్న భద్రతను, బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని వెంటనే కొనసాగించాలని స్వేరో స్టూడెంట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌ఛార్జ్, విద్యార్థి నాయకుడు వంగపల్లి అజయ్ స్వేరో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఆయన భద్రతను తొలగించి, హత్యకు కుట్ర చేస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.

### ఉమ్మడి రాష్ట్రంలో విశేష సేవలు

### మావోయిస్టుల నుంచి ముప్పు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సుమారు 26 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన ఘనత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌ది అని అజయ్ గుర్తుచేశారు. నాడు ఎలాంటి ఆయుధాలు, భద్రత లేకుండా అటవీ ప్రాంతాలకు వెళ్లి మావోయిస్టులతో చర్చలు జరిపారని, వందలాది మంది నక్సలైట్లను జనజీవన స్రవంతిలో కలిపారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు, వారి సానుభూతిపరుల నుంచి ఆయనకు ఎప్పుడూ ప్రాణహాని ఉంటుందని, ఆ ముప్పును గ్రహించే గత ప్రభుత్వాలు ఆయనకు బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు పటిష్ట భద్రతను కల్పించాయని స్పష్టం చేశారు.

### ప్రభుత్వ తీరుపై అనుమానాలు

ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అవినీతిని, అన్యాయాలను డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ధైర్యంగా నిలదీస్తున్నారనే అక్కసుతోనే.. కావాలని కక్షపూరితంగా ఆయన సిబ్బందిని, బుల్లెట్ ప్రూఫ్ కారును తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని అజయ్ స్వేరో ఆరోపించారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే ప్రవీణ్ కుమార్ హత్యకు రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, ఎలాంటి రాజకీయ కక్షసాధింపులకు తావులేకుండా డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు యథాతథంగా బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని, అవసరమైన భద్రతా సిబ్బందిని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.



# మహేశ్వరాని ఫ్యూచర్ సిటీలో కలపకుండా అడ్డుకుంటున్న సబితమ్మ

- మహేశ్వరం లో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలి
- మహేశ్వరం అభివృద్ధి చెందడం బిఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేదా
- ఫ్యూచర్ సిటీపై బిఆర్ఎస్ పార్టీ వైఖరి తెలపకుంటే రేపటి కేటీఆర్ కార్యక్రమానికి నిరసన తెలుపుతాం
- ఫ్యూచర్ సిటీలో మహేశ్వరాన్ని కలిపే వరకు పోరాటం ఆగదు
- అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా పోరాటం
- అనుకుంటున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు చరిత్ర హీనులు అవుతారు
- ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ ఓత్తుల రఘుపతి



**మహేశ్వరం జూన్ 26 వార్త వేదిక సూర్య :** ఎక్కడో దూరంగా ఉన్న గ్రామాలను భారత్ ఫ్యూచర్ సిటీలో కలిపారు. వచ్చిన గెజిట్లో దూరంగా ఉన్న గ్రామాలను పేర్లు ఉన్నాయి కానీ పక్కనే ఉన్న మహేశ్వరం లో ఉన్న 33 గ్రామాల పేర్లు మాత్రం లేవు వెంటనే మహేశ్వరంలో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ ఓత్తుల రఘుపతి, అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు కోరారు. మహేశ్వరం మండలం లోని కర్నాటి మనోహర్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ ఓత్తుల రఘుపతి, అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఎక్కడో కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను ఫీచర్స్ సిటీ లో కలిపినప్పుడు పక్కనే ఉన్న మహేశ్వరం మండలంలో ఉన్న గ్రామాలను ఎందుకు కలపడం లేదని వారు ప్రశ్నించారు. మహేశ్వరం లో ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపకుండా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. మహేశ్వరం అభివృద్ధి చెందడం సబితా ఇంద్రారెడ్డి ఇష్టం లేదు అని వారు ప్రశ్నించారు. మహేశ్వరంలో అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్న అని చెప్పిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపితే అభివృద్ధి జరుగుతుందా కలపకపోతే అభివృద్ధి జరుగుతుందా వారే చెప్పాలని ఎందుకు ఫ్యూచర్ సిటీలో కలపకుండా అడ్డుకుంటున్నారో వివరణ ఇవ్వాలని తెలిపారు. లేనిపక్షంలో రేపు జరిగే కేటీఆర్ కార్యక్రమానికి భారీ ఎత్తున పాల్గొని నిరసన తెలుపుతామని హెచ్చరించారు. మహేశ్వరం లోని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపకుండా అడ్డుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వారన్నారు. మన భవిష్యత్తు తరాల కోసం మన పిల్లల కోసం ఫ్యూచర్ సిటీలో గ్రామాలు కలిపితే మన భూములు రేట్లు పెరిగి గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్ని పార్టీల నాయకులు జేఏసీ ద్వారా ఏర్పడి ఉద్యమాలు చేస్తుంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం తమాషాగా నవ్వుకుంటున్నారని వారు అన్నారు.

ఫ్యూచర్ సిటీలో మహేశ్వరంలో ఉన్న గ్రామాలు కలిపే వరకు ఎంతటి పోరాటమైన చేస్తామని అవసర మైతే బిఆర్ఎస్ నాయకులను ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి మహేశ్వరంలోని గ్రామాలను ఫ్యూచర్ సిటీ లో కలపాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ లో కలిపే వరకు జేఏసీ నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం చేయాలని అప్పటి వరకు జేఏసీ నాయకులు కలిసి అందరం పోరాటం చేయాలని వారు తీర్మానం చేశారు. త్వరలోనే భవిష్యత్తు ప్రణాళిక విధివిధానాలు ఖరారు చేసి ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం గ్రామాలను కలిపేవరకు పోరాటం చేస్తామని అన్నారు. ఫ్యూచర్ సిటీ అంటే మహేశ్వరం మహేశ్వరం అంటే ఫ్యూచర్ సిటీ అలాంటి ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం కలపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

మహేశ్వరంలో ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపకుండా కావాలని అడ్డుకుంటూ కుట్ర చేస్తున్నారని వారి కుట్రలన్నీ బయటపెట్టి ప్రజా క్షేత్రంలో వారిని చరిత్ర హీనులుగా చేస్తామని అన్నారు. అందరం పోరాటం చేసి ముఖ్యమంత్రి వరకు వెళ్లి సమస్యను పరిష్కారం చేసుకోవడానికి సమిష్టిగా అందరం కృషి చేస్తామని అప్పటివరకు అందరం కలిసి పోరాటం చేస్తామని జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి అన్నారు. జేఏసీ నాయకులు కర్నాటి మనోహర్, దత్తు నాయక్, సర్పంచ్ గోపాల్ నాయక్, దేవేందర్ నాయక్, రాజు నాయక్, బిజెపి నాయకులు సుదర్శన్ యాదవ్, రెడ్మీ మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జూన్ 27, 2026
సంపుటి : 2, సంచిక : 38
Follow:




# గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





**దేవరకొండ జూన్ 26, ( వార్త వేదిక సూర్య):-** ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు" పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు చేపడుతున్న బస్సు యాత్రలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం, లక్ష్మాపూర్ తండాలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మాపూర్ తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన పీర్ల పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదుపరి మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, గ్రామంలోని గిరిజనులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనులకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించే దిశగా ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఇందిరా గాంధీ నాయకత్వంలో గిరిజనుల సంక్షేమం కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాల వల్ల వేలాది గిరిజన కుటుంబాలకు విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. గిరిజనుల హక్కులు, అభివృద్ధి, ఆత్మగౌరవ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గిరిజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ జూన్ 26, ( వార్తా వేదిక సూర్య ):-** దేవరకొండ పట్టణానికి చెందిన (ఏస్ బీ ) అరూరి నాగరాజు - సరస్వతీ దంపతుల కుమార్తె -కుమారుడు దీక్షిత-చరణ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో కొండమల్లెపల్లి పట్టణంలోని జనప్రియ గార్డెన్ లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు




# వరి వద్దు.. ఆరుతడి పంటలు ముద్దు



## శాస్త్రీయ పద్ధతుల్లో పంటల ప్రణాళికలను రూపొందించుకోవాలి

**- ఎం అశోక్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి ఆత్మకూరు (ఎం)**



హైబ్రిడ్ రకాల కంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్నవరి రకాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అదనపు బోనస్ తో.పాటు మంచి ఆదాయం పొందవచ్చు. అదే సమయంలో పంట మార్పిడి క్రింద కంది వంటి పప్పు ధాన్యాల సాగు చేపట్టడం ద్వారా నేటి పొదుపు భూసార పరిరక్షణ, స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుంది. వాతావరణం మార్పులను సవాల్గా కాకుండా అవకాశాలుగా మలుచుకుంటూ నీటి వినియోగం తగ్గించే పంటలను ఎంచుకోవడం రైతులకు నేటి అవసరం. రైతులు తమ సమీప వ్యవసాయ అధికారులు సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకొని . లాభదాయక వ్యవసాయాన్ని సాధించాలి.

**:మోత్కూరు, జూన్ 26 ( వార్త వేదిక సూర్య):** ప్రస్తుతం తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం అసమానంగా కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందడమే కాక పొడి విరామలు ఉండే అవకాశం ఉంది.ఈ అసమాన వర్షపాతలను దృష్టిలో ఉంచుకొని సాగులో స్వల్ప, మధ్యస్థ కాలిక రకాలను సాగు చేయడం వలన కరువు పరిస్థితుల నుండి కొంత వరకు రైతులు ఉపశమనం పొందే అవకాశం ఉంది.అదే విధంగా సాగుకు అధిక వినియోగం అవసరం అయే హైబ్రిడ్ రకాల సాగుకంటే తక్కువ నీటి వినియోగం అవసరం అయ్యే సూటి రకాలు ఎంపిక చేసుకోవడం ఉత్తమం. వరి సాగుచేసే రైతులు ప్రస్తుత 50 శాతం వరి పంట విస్తీర్ణంలో ఆరుతడి పంటలైన కంది,పెసర,మినుములు,జొన్నలు,నువ్వులు,చిరు దాన్యాలు సాగు చేయడం సులభం. అందులో అంతర పంటలుగా కంది-పెసర,కంది-మినుములు సాగుచేస్తే రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చు.

### హైబ్రిడ్ రకాల కంటే సన్న వరి రకాలే మేలు

తప్పని పరిస్థితుల్లో రైతులు వరిసాగు చేసే రైతులు హైబ్రిడ్ రకాలకు బదులుగా సూటి రకాలు సాగు చేసుకోవాలి.సూటి రకాలలో స్వల్ప, మధ్యకాలిక(120-135 రోజుల) వరి వంగడాలను ఎంపిక చేసుకోవాలి. వరి రైతులను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 8 వరి సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించింది. దీనివల్ల రైతులకు కనీస మద్దతు ధరతో పాటు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. .

### సాగుకు అనువైన వరి సన్నరకాలు :

సాగుకు అనుకూలమైన స్వల్పకాలిక, అధిక దిగుబడినిచ్చే సన్న రకాలలో:ఆర్.ఎన్.ఆర్.-15048(తెలంగాణ సోనా),కే.ఎన్.ఎం. 1638 (కూనారం వరి-2), జె.జి.ఎల్ -1798 (జగిత్యాల సన్నాలు), డబ్ల్యూ జి ఎల్ - 962(వరంగల్ వరి-2) ప్రధానమైన ఈరకాలు తక్కువ వ్యవధిలో పంట పూర్తిచేసి నీటి వినియోగాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి.

పంట మార్పిడి ఎందుకు అవసరం. వాతావరణ మార్పులు, నీటి కొరత, సాగు వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు పూర్తిగా వరి పైనే ఆధారపడకుండా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలి. వరుసగా వరి సాగు చేయడం వల్ల భూసారం తగ్గడం, తెగుళ్ల ఉదృతీ పెరగడం, నీటి వినియోగం అధికమవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి సాగులో ఆరుకడి పంటల సాగుకు చూపవలసిన అవసరం ఎంతైనా ఉంది. వరి విస్తరణలో కొంత భాగాన్ని పప్పు ధాన్యాల పంట అయినటువంటి కందిని సాగు చేయడం మంచిదని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. కంది సాగు బిబినీటి పొదుపుకు ఆదాయ భద్రతకు మార్గం. పంట మార్పిడి కింద కంది పంట ఉత్తమ ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. కంది పంటకు తక్కువ నీరు అవసరం కావడం, వర్షాభావ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం ఉండటం భూమిలో నత్రజని స్త్రీ కరణ ద్వారా భూసారాన్ని పెంచడం వంటి అనేక ప్రయోగాలు ఉన్నాయి.

పప్పు ధాన్యాల్లో వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కందికి మార్కెట్ లో మంచి ధర లభించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ ద్వారా క్వింటాల్ కు 8450 కనీస మద్దతు ధర కల్పిస్తుంది. కంది విత్తుకునే సరైన సమయం. . వాడకాలంలో జూన్ రెండో వారం నుండి జూలై చివరి వారం వరకు కంది విత్తుకోవడం అనుకూలమైన సమయం సరైన సమయంలో విత్తడం ద్వారా మొలక శాతం పెరిగి మంచి దిగుబడులు పొందవచ్చు. అనుకూల కందిరకాలు . తెలంగాణ పరిస్థితులకు అనువైన అన్ని రకాలలో డబ్ల్యూ ఆర్ జి ఈ 97 (వరంగల్ కంది) పి ఆర్ జి 176 (ఉజ్వల ) సిపిఎల్ 87 119 (ఆశా ) ప్రధానమైనవి. ఎన్ టి ఎల్ 30 (దుర్గా) అనే హైబ్రిడ్ కందిరకం కూడా అధిక దిగుబడులకు సామర్థ్యం కలిగి రైతులలో బాగా ప్రాచుర్యం పొందింది.

# అక్రమ సంబంధం.. ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

- ఆత్మకూరు(ఎం)లో ఘటన..తీవ్ర ఉద్రిక్తత
- మూడేండ్లుగా మరో వ్యక్తితో అక్రమ సంబంధం
- 15 రోజుల క్రితం భర్త, పిల్లలను వదిలి ప్రియుడితో వెళ్లిపోయిన వైనం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య తల్లిదండ్రులు
- సుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రియుడు మల్లారెడ్డి
- బంధువుల ఇంట్లో ఉరేసుకున్న భార్య
- పిల్లలకు న్యాయం చేయాలని మృతదేహంతో ప్రియుడు ఇంటి ముందు బంధువుల ఆందోళన

**ఆత్మకూరు (ఎం), జూన్ 26, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని వివాహేతర సంబంధం..ఓ మహిళ ఆత్మహత్యకు దారితీసింది. ప్రియుడు కారణంగానే తమ కూతురు ఆత్మహత్య చేసుకుందని ఆగ్రహించిన తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు మృతదేహాన్ని ప్రియుడు ఇంటి ముందు వేసి ఆందోళనకు దిగారు. ఈ ఘటన యాదాద్రి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన శిగ లక్ష్మణ్ కు సుమారు 20 ఏళ్ల క్రితం నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ఈదులూరుకు చెందిన స్వరూపతో వివాహమైంది. వారికి ఒక కూతురు, కుమారుడు కాగా, స్థానికంగా జనరల్ స్టోర్ నడుపుకుంటూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో స్వరూప అదే గ్రామానికి చెందిన నాగం మల్లారెడ్డితో మూడేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఇటీవల భర్త, పిల్లలను వదిలి స్వరూప ప్రియుడు మల్లారెడ్డితో వెళ్లిపోయింది. దీంతో స్వరూప కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మల్లారెడ్డి స్వరూపను తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించాడు. అయినా మళ్లీ 15 రోజుల క్రితం స్వరూప ప్రియుడు మల్లారెడ్డితో ఇంటి నుంచి వెళ్లిపోయి హైదరాబాద్ లో కాపురం పెట్టారు. వారిద్దరూ హైదరాబాద్ లో ఉంటున్న విషయం తెలిసి ఈ నెల 18న స్వరూప కుటుంబ సభ్యులు హైదరాబాద్ వెళ్లి స్వరూపకు నచ్చజెప్పి తీసుకరాగా తల్లిదండ్రులు గుండాల మండలం అంబాల గ్రామంలోని బంధువుల ఇంటికి తీసుకెళ్లారు. ఆరోజు రాత్రి భర్త లక్ష్మణ్ భార్య స్వరూపతో మాట్లాడి ఇంటికి వచ్చాడు. 19న ఉదయం భార్యను ఇంటికి తీసుకురావడానికి భర్త లక్ష్మణ్ అంబాల గ్రామానికి వెళ్లగా అప్పటికే భార్య ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో ఆమెను చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 23న చనిపోయింది.

ప్రియుడు ఇంటి ముందు మృతదేహంతో ఆందోళన

స్వరూప ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసి ప్రియుడు మల్లారెడ్డి భార్యా పిల్లలతో కలిసి పరారయ్యాడు. పోస్టుమార్టం అనంతరం శుక్రవారం మృతదేహం స్వగ్రామం ఆత్మకూరు తీసుకురాగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. స్వరూప ఆత్మహత్యకు ప్రియుడు మల్లారెడ్డి కారణమని స్వరూప పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆత్మకూరు చౌరస్తాలో శవంతో ఆందోళనకు దిగారు. పోలీసులు ఎంత నచ్చజెప్పిన వినకపోవడంతో ఒకానొక దశలో పోలీసులు లాఠీలు జులిపించాల్సి వచ్చింది. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తతకు దారి తీయడంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు శవాన్ని ప్రియుడు మల్లారెడ్డి ఇంటి ముందు వేసి ఆందోళన దిగారు. కొందరు పెద్దమనుషులు జోక్యం చేసుకొని మల్లారెడ్డి తో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పెట్టుకున్నాడు. న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని, మల్లారెడ్డి స్పందించని పక్షంలో మృతదేహాన్ని ఇంట్లోనే దహనం చేస్తామని బంధువులు, గ్రామస్తులు హెచ్చరించారు. శుక్రవారం ఉదయం వరకు మృతదేహంతో ఆందోళన కొనసాగుతున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు నెలకొనకుండా చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఎమ్మెల్యే ఎస్ఐఆర్‌నువ్యతిరేకించడం బాధ్యతారాహిత్యం

**- బీజేపీ మండల అధ్యక్షులు మధుసూదన్ యాదవ్**



**మోత్కూరు, జూన్ 26 ( వార్త వేదిక సూర్య):** రాజ్యాంగబద్ధమైన భారత ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ అయినప్పటికీ అలాంటి సంస్థ చేపట్టిన "సర్ "ప్రక్రియను ఒక బాధ్యత గల స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ బహిరంగంగా వ్యతిరేకించడం అత్యంత విచారకరమని భాజపా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్వహించిన ఎన్నికల్లో ప్రజల ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే పదవిని పొందిన ఆయన అదే ఎన్నికల సంఘం నిష్పక్షికతను ప్రశ్నించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు ఎన్నికల సంఘంపై ప్రజల్లో అనవసర అనుమానాలు రేకెత్తించడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మేలు చేయదని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఉద్దేశ్యం అర్హులైన ఓటర్ల జాబితాను కచ్చితంగా రూపొందించడమేనని ఈ ప్రక్రియపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని చట్టబద్ధంగా ఎన్నికల సంఘం ముందు ఉంచాలని కోరారు . ఎన్నికల సంఘం చేస్తున్న సర్ పక్రియ"ను ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ వ్యాఖ్యలు చేయడం బాధ్యతాయుతమైన ఎమ్మెల్యేకు తగదన్నారు.. . ఈ సమావేశంలో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు బాల నర్సింహ్మా ,మండల ప్రధాన కార్యదర్శులు పైళ్ల సతీష్ ,వేముల దశరథ, కిసాన్ మోర్చా అధ్యక్షులు భీముడు తిరుమల్ రెడ్డి స్థానిక నాయకులు.కడమంచి సైదులు. తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**